TIMES OF VARTHA (06-03-24)_times of varha main (13-2).qxd 3/6/2024 6:00 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 06 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 241 | పేజీలు 08 | వెల : 6/-

ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

- ఆరోపణలను ప్రాసిక్యూషన్ నిరూపించలేకపోయింది
- దిగువ కోర్టు తీర్పు న్యాయసూత్రాల మేరకు లేదు
- కాబట్టే కొట్టివేస్తున్నాం, యావజ్జీవ శిక్షను రద్దు చేస్తున్నాం
- ఈ కేసులో మరో ఐదుగురూ నిర్దోషులే: బాంబే హైకోర్టు
- సుప్రీంకోర్టులో సవాల్ చేసిన మహారాష్ట్ర ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై గత పదేళ్లుగా జైలులో ఉన్న ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాను బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ నిర్దోషిగా ప్రకటించింది. సాయిబాబాపై ఉన్న ఆరోపణలను నిరూపించటంలో ప్రాసిక్యూషన్ పూర్తిగా విఫలమైందని ధర్మాసనం పేర్కొంది. 54 ఏళ్ల సాయిబాబాపై ఉన్న యావజ్జీవ కారాగార శిక్షను కోర్టు కొట్టివేసింది. ఆయనతోపాటు ఇదే కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న హేమ్ మిశ్రా, మహేష్ టిర్కీ, నారాయణ్ సాంగ్లీకర్, ప్రశాంత్ రాహి, పాండు నరోటెలు కూడా నిర్దోషులేనని తీర్పు చెప్పింది. ఈ ఆరుగురిలో పాండు నరోటె ఇప్పటికే మరణించారు. జస్టిస్ వినయ్ జోషి, జస్టిస్ వాల్మీకి ఎస్ఏ మెంజెసలతో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం ఈ తీర్పు ఇచ్చింది. నిందితులపై ఉగ్రవాద కార్యకలాపాల వ్యతిరేక చట్టం ఉపా కింద అభియోగాలు నమోదు చేయటానికి గతంలో ప్రాసిక్యూషన్‌కు లభించిన అనుమతి చెల్లదని న్యాయస్థానం స్పష్టం చేసింది.

మిగతా 8లో..

బీఆర్ఎస్‌తో బీఎస్పీ పొత్తు

- లోక్‌సభ ఎన్నికల్లో పొత్తుగా పోటీ చేయాలని బీఆర్ఎస్-బీఎస్పీ నిర్ణయం
- మాయవతితో చర్చించనున్న కేసీఆర్
- నాగర్ కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేసే ఛాన్స్
- మరో రెండు, మూడ్రోజుల్లో రానున్న స్పష్టత!

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పార్లమెంట్ ఎన్నికల కోసం తెలంగాణలో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు ఖరారైంది. కలిసి పోటీ చేయాలని ఇరు పార్టీల నేతలు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కలిసి పొత్తుపై చర్చించారు. అయితే.. తెలంగాణను కాపాడేందుకే బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటున్నామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కలిసి ఆయన మీడియా ముందు మాట్లాడారు. బీఆర్ఎస్, బీఎస్పీ చాలా అంశాల్లో కలిసి పని చేసింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించాం. కేవలం ఆర్ఎస్ ప్రవీణ్‌తోనే ఇప్పుడు మాట్లాడాం. రేపు బీఎస్పీ అధినేత్రి మాయవతితో మాట్లాడతా. కచ్చితంగా కలిసి పోటీ చేస్తాం. సీట్ల పంపకాలపై త్వరలోనే ప్రకటన చేస్తాం అని కేసీఆర్ చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. నాలుగు నెలలు కాకముందే కాంగ్రెస్ పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. బీజేపీ, కాంగ్రెస్‌తో రాజ్యాంగానికి ముప్పు ఉంది. రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతోంది. ఆ రెండు పార్టీలను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. మా స్నేహం తెలంగాణను పూర్తిగా మారుస్తుంది అని అన్నారు.

నాగర్‌కర్నూల్ నుంచి పోటీ?

ఇక పొత్తు ఖరారు నేపథ్యంలో.. లోక్‌సభ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేయబోతున్నారనే ప్రచారం తెరపైకి వచ్చింది. మంగళవారం కేసీఆర్ అధ్యక్షతన మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ స్థాయి సమావేశం జరిగింది. అయితే.. మహబూబ్ నగర్ లోక్‌సభ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి పేరును కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. కానీ, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ స్థానం సమావేశం మాత్రం జరగలేదు. రెండ్రోజుల తర్వాత

మిగతా 8లో..

మోడీకి సిఎం రేవంత్ వినతులు

తుమ్మిడిహట్టి ఎత్తిపోతల నిర్మిస్తాం..నీటి వాటాపై మహారాష్ట్రను ఒప్పించండి

హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు సహకరించండి

ప్రధానికి సమర్పించిన వినతి పత్రంలో ముఖ్యమంత్రి రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుతో పాటు మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీకి సిఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంటింటికీ నల్లా నీళ్లు అందించేందుకు కేంద్ర జలజీవన్ మిషన్ నిధులు కేటాయించాలని కోరారు. మరో 29 మంది ఐపిఎస్‌లను రాష్ట్రానికి కేటాయించాలని కోరారు. రాష్ట్రానికి రెండు రోజుల పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీకి 11 అంశాలపై సిఎం రేవంత్ స్వయంగా వినతిపత్రం అందజేశారు. కేంద్రంతో ఘర్షణ పడబోమని సిఎం రేవంత్ స్పష్టం చేసిన సంగతి విదితమే. రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని బహిరంగంగా వెల్లడించిన సిఎం పలు అంశాల్లో సహకరించాలని ప్రధాని మోడీని కోరారు. ఎన్‌టిపిసిలో 4 వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉండగా, గత ప్రభుత్వం 1600 మెగా వాట్లు మాత్రమే సాధించిందని గుర్తు చేశారు. మిగిలిన 2 వేల 400 మెగావాట్ల ఉత్పత్తికి కేంద్రం సహకరించాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు ఇస్తామని వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీకు ఏటీఎంగా తెలంగాణ

- కుటుంబపాలన ప్రజాస్వామ్యానికి విఘాతం
- 140 కోట్ల మంది ప్రజలు నా కుటుంబ సభ్యులే
- మోడీ గ్యారంటీ అంటే..నెరవేర్చడమే..
- గెలిపిస్తే..మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా :
- పటేల్‌గూడ బహిరంగ సభలో ప్రధాని మోడీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ పార్టీ తెలంగాణను కొత్త ఏటీఎంగా మార్చుకున్నదని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విమర్శించారు. తాను గ్యారంటీ ఇచ్చారంటే అది కచ్చితంగా నెరవేరుతుందని చెప్పారు. మరోమారు ఆశీర్వదించి తనను ప్రధానిగా చేస్తే ప్రపంచంలోనే భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పటేల్‌గూడలో పలు అభివృద్ధి పనులు, ఘట్‌కేసర్ - శేరిలింగంపల్లి ఎమ్ఎమ్‌టీఎస్ రైలు, పలు రహదారుల ప్రారంభోత్సవాలకు సంబంధించిన కార్యక్రమాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఆ తర్వాత బీజేపీ ఆధ్వర్యంలో తలపెట్టిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ 'నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు. తెలంగాణకు బీజేపీ రుణపడి ఉంది' అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. జమ్మూకాశ్మీర్ నుంచి తమిళనాడు వరకు ప్రాంతీయ పార్టీల కుటుంబాలు బాగుపడ్డాయనీ, ప్రతిభ ఉన్న నాయకులను ఆ పార్టీలు ఎదుగనివ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీల కుటుంబవాదం ప్రజాస్వామ్యానికి విఘాతం అని హెచ్చరించారు. కుటుంబ వాదులకు దోపిడీ చేసే లైసెన్స్ ఉందా? అని ప్రశ్నించారు. కుటుంబవాదాన్ని వ్యతిరేకిస్తున్నానని చెప్పారు. కొంత మంది తనకు కుటుంబమే లేదని చెప్పడాన్ని తప్పుబట్టారు. తనపై విమర్శలు చేస్తున్నవారికి వారి కుటుంబాలు ముఖ్యమైతే తనకు దేశంలోని ప్రతి కుటుంబమూ ముఖ్యమేనని చెప్పారు. కొందరు నాయకులు బహుమతులు తీసుకుని ఖజానా నింపుకుంటున్నారనీ, నల్లధనాన్ని దాచుకోవడానికి విదేశీ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచారని విమర్శించారు. అలాంటి వారి దొంగసొత్తును కక్కిస్తామని అని అన్నారు.

మిగతా 8లో..

పెద్దన్న అంటే తప్పేముంది!?

- బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ
- అందుకే, బీజేపీ పోటీ చేసే స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించలేదు : సీఎం రేవంత్
- 5 నెలల్లో దింపేస్తామని అంటున్నారంటే మోదీతో కేసీఆర్ కలిసినట్లేగా!?
- కాళేశ్వరం రిపోర్టూ ఎన్నికల తర్వాతేనట.. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తప్పవ్
- రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలుస్తాం.. మా అన్నదమ్ములెవరూ పోటీ చేయరు
- అన్నారంలో నీళ్లు నింపిన తర్వాత ఊళ్లు కొట్టుకుపోతే బాధ్యత ఎవరిది!?
- మీడియాతో చిట్‌చాట్‌లో రేవంత్..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రధానిని పెద్దన్న అంటే తప్పేముందని, దేశానికి ఆయనే పెద్ద కదా అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. దేశ ప్రధాని అధికారిక కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రానికి వచ్చినప్పుడు రాష్ట్రాభివృద్ధి గురించి అడగకుండా చేతులు ఊపుకుంటూ వెళ్లి.. 'మీ ప్రేమలో మునిగి.. అమరులమవుతామ'ని చెబుతామా అని కేసీఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సర్జికల్ స్ట్రైక్స్ చేస్తామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించడంపై మాట్లాడుతూ.. 'అవినీతి ఉంటే పట్టుకోవాల్సిందే.. అది మంచిదేగా' అని వ్యాఖ్యానించారు. బీజేపీపై రేవంత్ ఎలాంటి విమర్శలు చేయడం లేదనే ప్రచారం జరుగుతోందని విలేకరులు ప్రశ్నించగా.. రాష్ట్రంలో లేని బీజేపీని ఏం తిట్టాలంటూ సీఎం ఎద్దేవా చేశారు. రాష్ట్ర బీజేపీ నాయకులు మోదీకి సగం సగం వివరాలే చెప్పి ఉంటారని, అందుకే కాళేశ్వరంపై అలా మాట్లాడి ఉంటారని అభిప్రాయపడ్డారు. "పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ చేయబోతు న్నాయి. అందుకే బీజేపీ పోటీ చేసే స్థానాల్లో బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించడం లేదు. బీజేపీకి వదిలేసిన సీట్లు మినహా మిగతా స్థానాల్లో ప్రకటించింది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇద్దరూ కలిసి పోటీ చేసే యోచన లేకపోతే.. అందరికంటే ముందుగా చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా రంజిత్ రెడ్డి పేరును చెప్పిన కేసీఆర్ ఇప్పటి వరకు ఆయన్ను ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. అసలు మెదక్ అభ్యర్థి ఎవరన్న దానిని ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. సచివాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "మా ప్రభుత్వాన్ని 5 నెలల్లో దింపుతామని మాట్లాడుతున్నారంటే మోదీతో కలవాల్సిందే కదా! అంటే, మోదీతో కేసీఆర్ కలిసినట్టేగా!?" అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం రిపోర్టును నాలుగు నెలల్లో ఇస్తామని కమిటీ చెబుతోందని, అంటే, పార్లమెంటు ఎన్నికల్లో ఇద్దరూ కలిసి పోటీ చేసిన తర్వాత వచ్చే ఫలితాలను బట్టి రిపోర్టు వస్తుందని స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయన్న మోదీ వ్యాఖ్యలపైనా సీఎం రేవంత్ స్పందించారు. కాళేశ్వరం విషయంలో ఇప్పటికే అధికారులను సస్పెండ్ చేశామని, సిటింగ్ జడ్జితో విచారణ చేయాలని కోరితే.. కోర్టు రిటైర్డ్ జడ్జిని ఇస్తామని చెప్పిందని తెలిపారు.

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 06-03-2024

బీసీ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం సహకారంతో రూపొందించిన డైరీని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం తరఫున శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతాభివందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరిపె రవీందర్, ప్రధాన కార్యదర్శి మ%శీ%త చంద్రమోహన్, కోశాధికారి విట్టల్ ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దోళ్ల నాగరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అతిక్ హైమద్, రాష్ట్ర బీసీ యువజన సంఘం కార్యదర్శి బసవరాజ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాడవేడి వినోద్ కుమార్, గోపాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు సుధాకర్, శ్రీనివాస్, ప్రసాద్, నరసయ్య, అనిల్ కుమార్, దత్రిక భాస్కర్, వివిధ శాఖల ఉద్యోగ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంపీగా అరవింద్ ను గెలిపిద్దాం.. మోడీ ప్రభుత్వాన్ని బలపరుచుదాం

కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్ పంపిణీ చేసిన కార్పొరేటర్ మాస్టర్ శంకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ ను గెలిపించుకొని కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని మరింత బలపరుచుదామని నిజామాబాద్ నగర 36వ డివిజన్ కార్పొరేటర్ మాస్టర్ శంకర్ పిలుపునిచ్చారు.నిజామాబాద్ నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ శ్రద్ధనంద్ గంజ్ లో పసుపు రైతులతో కొద్దిసేపు ముచ్చటించి వారికి కేంద్ర ప్రభుత్వం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల క్యాలెండర్, మన సంకల్పం వికసిత్ భారత్ పత్రులను పసుపు రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతన్నల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని పసుపు బోర్డు ప్రకటించి రైతన్నలను ఆదుకుంటుందన్నారు. మరోసారి నిజామాబాదు ఎంపీగా అర్వింద్ ధర్మపురిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం అన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ రాబోతుందని, రైతన్నలందరూ మోడీకి మద్దతు ఇచ్చి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పసుపు రైతులు పాల్గొన్నారు.

గోదాం నిర్మాణానికి భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని రాజీవ్ నగర్ తాండలో 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల సొసైటీ గోదాం నిర్మాణానికి డిసిసిబి డైరక్టర్ గిర్దావర్ గంగారెడ్డి చేతుల మీదుగా మంగళవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గోదాం నిర్మాణం 3 నెలల్లోనే పూర్తి చేయిస్తానని గంగా రెడ్డి తెలిపారు.రాజీవ్ నగర్ తాండ రైతులకు ఎరువులను అందుబాటులో ఉండేందుకు వీలుగా,రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతోనే గోదాం నిర్మాణం చేపడుతునట్లు తెలిపారు.సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్, సొసైటీ డైరక్టర్లు డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి ని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గంగా రెడ్డి, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావ్, గణపతి రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, విశ్వనాథ్, శంకర్, సొసైటీ డైరక్టర్లు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

తల సేమియా వ్యాధి నివారణ అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

వికాస్ డిగ్రీ కళాశాలలో తల సేమియా వ్యాధి నివారణ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగినది. అనంతరం కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి దీనిలో భాగముగా 52 యూనిట్ల రక్తమును ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో వికాస్ డిగ్రీ కళాశాల కర స్పాండెంట్ మద్ది ప్రభాకర్ రెడ్డి గారు కళాశాల ప్రిన్సిపాల్ కందుల రమేష్ , డాక్టర్ రాజకుమార్ , డాక్టర్ అస్మిత ,కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్స్ కంభం రాము ,బాబు రావు , అధ్యాపక బృందం మరియు విద్యార్థి విద్యార్థులుపాల్గొనడం జరిగింది.

ప్రజా పాలన సేవా కేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలి

ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశం

వివరాల నమోదులో అక్రమాలకు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు

అర్హులందరికి రూ. 500 లకే గ్యాస్, ఉచిత విద్యుత్

సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

అభయహస్తం ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద గృహావసరాలకు ప్రతీ నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆపరేటర్ల ద్వారా నిర్ణీత సాఫ్ట్ వేర్ లో అప్ డేట్ చేయించి ఆన్ లైన్లో పంపించాలని, ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదు విధానంపై జిల్లా కలెక్టర్ లతో మంగళవారం విద్యుత్ శాఖ కార్యదర్శి రిజ్వీ, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరాలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆయా మండలాల ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజా పాలన సేవా కేంద్రాల ఆపరేటర్లకు వీ.సీ ద్వారా ఆయా అంశాలపై అవగాహన కల్పిస్తూ మార్గనిర్దేశం చేశారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, తెల్ల రేషన్ కార్డు వివరాలు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు. అయితే, ప్రజా పాలన దరఖాస్తులు అందించిన సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోలేకపోయిన దరఖాస్తుదారులకు మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కేంద్రాల ద్వారా లబ్ధిదారుల గ్యాస్, ఆధార్, రేషన్ కార్డు, విద్యుత్ మీటర్ నెంబర్ తదితర వివరాలను సరి చేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారి నుంచి నూతన దరఖాస్తులను సైతం సేవా కేంద్రాలలో స్వీకరించి వివరాలను సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని అన్నారు. సంబంధిత సాఫ్ట్ వేర్ లో వివరాలను ఎలా అప్ డేట్ చేయాలనే దానిపై ఒక్కో అంశం వారీగా కలెక్టర్ క్షుణ్ణంగా తెలియజేశారు. లాగిన్ ఎలా కావాలి, పాస్ వర్డ్ మార్చుకోవడం తదితర విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు/తెల్ల రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ ద్వారా ప్రజా పాలన దరఖాస్తును గుర్తించాలని, అనంతరం తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్/విద్యుత్ మీటర్ నెంబర్ సరిపోలితే సదరు లబ్ధిదారులు ఇప్పటికే మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలను అర్హులుగా ఎంపికైనట్టు నిర్ధారిస్తూ దరఖాస్తుదారులకు ఈ విషయం తెలియజేయాలన్నారు. ఒకవేళ వివరాలు సరిపోలని పక్షంలో మరోసారి సరైన వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్యాస్ కనెక్షన్ దరఖాస్తుదారు పేరిట కాకుండా కుటుంబ సభ్యులలో ఎవరి పేరిట ఉంటే, వారి ఆధార్ నెంబరును మహాలక్ష్మి పథకం వివరాలలో నమోదు చేయాలని అన్నారు. అయితే సదరు కుటుంబ సభ్యుడి పేరు తెల్ల రేషన్ కార్డులో తప్పనిసరిగా ఉండాల్సి ఉంటుందన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాలలో అవసరమైన మేర దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని, సేవా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. కాగా, వివరాల నమోదు, వాటిని సరిచేసే విషయంలో ఎవరైనా అక్రమాలకు ఆస్కారం కల్పిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వివరాల నమోదు విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్ లోని ఈ.డీ.ఎంను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రజలు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను వెంట తెచ్చుకుని ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలకు సంబంధించిన వివరాల నమోదు, వాటిని సరి చేసుకోవచ్చని తెలిపారు. ఒక తెల్ల రేషన్ కార్డు పై ఒక గ్యాస్ కనెక్షన్, ఒక విద్యుత్ మీటర్ కనెక్షన్ కు మాత్రమే ఈ పథకాలు వర్తిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరందు, జెడ్పి సీ.ఈ.ఓ ఉషా, డిప్యూటీ సీ.ఈ.ఓ సుందర వరదరాజన్, డీపీఓ చక్రవర్తి తరుణ్ కుమార్, మెప్మా పీ.డి రాజేందర్, ఆయా మండలాల ఎంపిడిఓలు, ప్రజాపాలన సేవా కేంద్రాల ఆపరేటర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్న బిల్డర్స్

బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దశాబ్దాలుగా భవన నిర్మాణ రంగంలో సేవలందిస్తున్న భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బతినేలా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిల్డర్స్ ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను అతి తక్కువ కూలికి తెచ్చి స్థానిక కార్మికుల కడుపులు కొడుతున్నారని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలో పేరుమోసిన ఒక బిల్డర్స్ కంపెనీ యజమాని స్థానికులకు పని ఇవ్వకూడదని తీర్మానించిన బిల్డర్స్ కంపెనీకి భవన నిర్మాణ కార్మికుల నుంచి చట్టబద్ధమైన తీవ్రమైన ప్రతిఘటన ఉంటుందని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిథి గృహంలో జరిగిన బహుజన భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకుల నుంచి కోట్లాది రూపాయల రుణాల ద్వారా పొంది వ్యాపారం చేసే రియల్ ఎస్టేట్ బిల్డర్ వ్యాపారులు యూపీ, బిహార్, మహారాష్ట్రల నుంచి కార్మికులను తెచ్చి ఎట్టి చాకిరీ చేయిస్తున్నారన్నారు. స్థానిక భవన నిర్మాణ కార్మికులు బిల్డర్స్ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పిరాడుతారు కాబట్టి స్థానికులకు పని ఇవ్వడంలేదన్నారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో భవన నిర్మాణ కార్మికులు ఇతర ప్రాంతాలకు, గల్ఫ్ దేశాలకు వలసలు వెల్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన అనంతరం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎల్ టియు జిల్లా అధ్యక్షుడు కె.మధు,ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బహుజన భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం నాయకులు టి.రాజు,సురేందర్ యాదవ్, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గంగ శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు జి.యాదయ్య,నాయకులు కె.సతీస్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నగరంలోని 50వ డివిజన్ లో గల నల్ల హనుమాన్ దేవులయంలో రెడ్డికా సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి మంగళవారం రోజున నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతలు అన్నదాన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుని ఆశీర్వాదంతో ఇందూర్ ప్రజలందరు సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యలతో, ఆరోగ్యంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. అదేవిధంగా ఇంత మంచి దైవకార్యాన్ని నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు, వారికీ సహకరిస్తున్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, జ్ఞానేశ్వర్, యాగ్రం ప్రకాష్, సుధాకర్, రమేష్, వంశీ, నర్సింగ్, నరసయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, స్థానిక కార్పొరేటర్ బట్టు రాఘవేందర్, మఠం పవన్, దీపక్, బాలకృష్ణ, ఆనంద్, పవన్ ముందడ, నాయకులు, కలోని వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎరాజ్ పల్లి నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని ఎరాజ్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, గడుగు గంగాధర్ లతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక పై ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన గ్యారంటీ లను అమలు చేస్తుందన్నారు. త్వరలో ఫించన్లు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి ఆర్థికంగా ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, అభివృద్ధి పనులకు కోటిన్నర నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులు 70 శాతం ఉత్తీర్ణత సాధించకపోతే ఉపాధ్యాయులు భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికారులు అవినీతి ని విడనాడాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్ల పక్కన మద్యం సేవిస్తే కేసులు పెట్టాలని ఏసీపీ శ్రీనివాస్ కు సూచించారు. పట్టణంలోని గంజ్ రోడ్ లో గంజాయి అమ్ముతున్న 5గురు వ్యక్తులను నవీపేట్ పోలీస్ లు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రజని కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గిర్దావర్ లక్ష్మీ, ఎంపీపీ బుద్ధె సావిత్రి రాజేశ్వర్, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సీఐ నరేష్, మాజీ సర్పంచ్లు సంజీవ్ రెడ్డి, కృష్ణా రెడ్డి, ఎంపిటీసీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 06-03-2024

సీఎంసీ కళాశాలను సందర్శించిన కలెక్టర్, సీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

డిచ్పల్లిలోని సీ.ఎం.సీ కళాశాలను మంగళవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సందర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిర్వహణపరమైన ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కోసం సీఎంసీ కాలేజీ అనుకూలంగా ఉంటుందని నిర్ణయించారు.ఓట్ల లెక్కింపు, ఈవీఎం లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల కోసం ఈ కళాశాల భవనంలో నెలకొని ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, వాటి గురించి సీ.పీ, అదనపు కలెక్టర్లతో చర్చించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అందుబాటులో ఉన్న గదులను పరిశీలించారు. ఇదివరకు 2014 జమిలి ఎన్నికలు, 2019 పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సీ.ఎం.సీ కళాశాలలోనే నిర్వహించడం జరిగిందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సీ.ఎం.సీ భవన సముదాయంలోని పలు గదులు నిర్వహణపరమైన లోపాలతో కూడుకుని ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వాటిని శుభ్రం చేయించి కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ ల కోసం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పనులను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు బాధ్యతలు పురమాయించారు. వారం రోజుల అనంతరం తాను మళ్ళీ వస్తానని, పరి స్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. కౌంటింగ్ కోసం చేపడుతున్న పనులను నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, నిజామాబాద్ , ఆర్మూర్, జగిత్యాల ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, మధుసూదన్, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ హనుమంత్ రావు, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, జిల్లా అటవీ శాఖ అధికారి మురళి మనోహర్ రెడ్డి, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా వర్క్ షాప్ ను సందర్శించిన ఏఐటీయూసీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో మంగళవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) ఆధ్వర్యంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి,కార్పొరేట్ చర్చల కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, వర్క్ షాప్ కార్మికుల సమస్యలపై యూనియన్ ప్రతినిధి బృందం వర్క్ షాప్ డివైజిఎం నాయక్ తో చర్చించగా, సమస్యల పరిష్కారానికి డివైజిఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతరం కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ములకలపల్లి వెంకటేశ్వర్లు, ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, ట్రేడ్ మెన్స్ నాయకుడు టేకుమట్ల తిరుపతి, నాయకులు పారిపెల్లి రాజేశం, మస్క భూమయ్య, కన్నం వేణు కొండ్రు వెంకటేష్, బైరి పోశాలు, రామంచ సారయ్య, కె వెంకట్రావు, బొడ్డుపల్లి సదానందం, ఈ రాజమౌళి, ఆర్ హనుమంతు, కన్నబోయిన రాజయ్య, రాజలింగు, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బహుజన శ్రామిక మహిళా స్వయంగౌరవ దినోత్సవంగా జరపాలి

బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరిపితే భారతదేశంలో బహుజన శ్రామిక మహిళా స్వయం గౌరవ దినోత్సవంగా జరపాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిథి గృహంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాట చేశారు. ఈ సమావేశంలో సబ్బని లతా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమిస్తే భారతదేశంలో కుల దోపిడికి వ్యతిరేకంగా వర్గ దోపిడికి వ్యతిరేకంగా ఛత్రపతి జీజావ్, సావిత్రమ్మ పూలే, శేఖ్ ఫాతిమా, రమా అంబేద్కర్, చాకలి ఐలమ్మ ఘల్కారీ బాయి లాంటి బహుజన మాతృమూర్తులు వీరోచిత పోరాటాల ద్వారా భారతీయ చరిత్రను నిర్మించారని కొనియాడారు.ఈరోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం కారణంగా మహిళలపై రోజురోజుకూ జరుగుతున్న లైంగిక దాడులు, అత్యాచారాలు ఆందోళన కలిగిస్తోంది ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సమస్యలపై మహిళలే కాకుండా అభ్యుదయ వాదులైనపురుషులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి దండు జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుల సుజాత, లావణ్య. స్వాతి, శైలజ, గంగా, నీలా వర్ష, లక్ష్మీ పాల్గొన్నారు.

శ్రీ షిరిడి సాయి నగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి

కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్.నరసింహ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగు నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని శిరిడీ సాయి నగర్ కాలనీ అధ్యక్షులు డాక్టర్ నరసింహ తెలిపారు. కాలనీలో బోరు బావులు రిపేరులో ఉండి నీటి సమస్య తలెత్తడంతో షిరిడి సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ నరసింహ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలసి నీటి సమస్యపై కార్పోరేటర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.ఈ విషయంపై స్పందించిన కార్పొరేటర్ కొప్పుల షిరిడి సాయి నగర్ కాలనీలో రిపేర్ లో ఉన్న బోరుబావికి మరమ్మతులు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్,వాటర్ వర్క్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శిరిడి సాయి నగర్ కాలనీ అధ్యక్షులు డాక్టర్ నరసింహ మాట్లాడుతూ కాలనీలో ఎక్కడ సమస్య తలెత్తిన తన దృష్టికి తీసుకువస్తే కాలనీ వాసుల సహకారంతో కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోటయ్య, కోశాధికారి రవి, కాలనీవాసులు నాగార్జునకు సంతోష్ కుమార్, పులుసు రవి, కపిలవాయి రమేష్, సుభాని, మారోజు రామకృష్ణ, రామాంజనేయులు, జానకిరామ్,నరేష్, గుండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్టు ఎంపికల ప్రక్రియ పూర్తి

రాష్ట్ర స్థాయికి ఎంపికైన జట్టు సభ్యులు ఖరారు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా మెన్ జట్టు ఎంపికల ప్రక్రియ పూర్తయింది. ఆర్మూర్ లోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్లో నిర్వహించిన ఈ ఎంపికల్లో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల జూనియర్ మెన్ జట్టు ఎంపిక జరిగింది. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగ మోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ ల ఆధ్వర్యంలో ఈ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికకు ఉమ్మడి జిల్లాలోని వివిధ స్కూల్స్, కాలేజ్ల నుంచి సుమారు 60 మంది క్రీడాకారులు పోటీపడ్డారని కార్యదర్శి సురేందర్ తెలిపారు. ఈ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నిజామాబాద్ జిల్లా జూనియర్ మెన్ హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్టు ఈనెల 8 నుంచి 10 వరకు వరంగల్ జిల్లా లోని పైడిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగే 45వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ మెన్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్, కోశాధికారి గట్టడి రాజేష్, నవ్యభారతి గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ జవహర్, జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు కొండ్రా అంజు, సంజీవ్, నవీన్, రాహుల్, అనూష తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు నష్టం చేకూర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం నాయకులు

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో ఏజెన్సీ చట్టం అమల్లో ఉన్నప్పటికీ ఆ చట్టాలు గిరిజనులకు ఉపయోగపడటం లేదని ఇటీవల కొంతమంది దుండగులు ఏజెన్సీ ప్రాంతం పరిధిలో గిరిజనులు నిర్మించుకున్న నిర్మాణాలను కొంతమంది దుండగులు అర్ధరాత్రి కూల్చివేయడంతో పాటు ఒక గుడిసెను సైతం దగ్ధం చేశారని, ఆదివాసీ గిరిజనులకు నష్టం చేకూర్చిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్, గౌరవ అధ్యక్షుడు లొడం రాజ్ కుమార్ లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, పట్టణంలోని ఏజెన్సీ ప్రాంతం పరిధిలోని సర్వే నెంబర్ 407/5లో నాయక్ పోడ్ కులస్తుడైన బైర్నేని వరప్రసాద్ కు చెందిన భూమిలో ఆయన, ఆయన కుటుంబ సభ్యులు ఇండ్ల నిర్మాణానికై నిర్మించుకున్న 11 షెడ్లను కొంతమంది దుండగులు అర్ధరాత్రి కూల్చివేయడంతో పాటు ఒక గుడిసెను సైతం దగ్ధం చేశారని, ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మూడు రోజులు గడిచినప్పటికీ నేటికీ పోలీసులు ఏ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో 1/70 ఏజెన్సీ చట్టం అమల్లో ఉన్న ఆదివాసీలకు, వారి ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ చట్టాలను ఇక్కడి రియాల్టర్లు తూట్లు పొడుస్తూ, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఇక్కడ అధికారులు మౌనం వహించడం సరికాదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఎవరైతే గిరిజనుల ఆస్తికి నష్టం చేశారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో గిరిజనుల హక్కుల పరిరక్షణకై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృత కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బైర్నేని లక్ష్మణ్, నాయకులు పాలమాకుల భీంసేన్, బైర్నేని రఘు, గుండం రాజేష్, పల్లె పృథ్వి, బైర్నేని కృష్ణ, చింటూ, గుండు అంజి, పల్లె మహేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

లంబాడాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను విజయవంతం చేయండి

ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జయపాల్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 1వ తారీఖున, సిరి ఫంక్షన్ హాల్లో జరగబోయే శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలనీ రాష్ట్ర అధ్యక్షుడు జయపాల్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట, జయంతి వేడుకలను పురస్కరించుకొని గిరిజన సంఘం నాయకులతో కలిసి చలో తుంగతుర్తి పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జయపాల్ నాయక్ మాట్లాడుతూ...అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం వారు చేసిన కృషి గొప్పదనీ ఆయన సేవలు కొనియాడారు. తన ప్రజలను బయట ప్రపంచం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంతు సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు. బంజారాలకు స్ఫూర్తి ప్రదాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి విశ్వవ్యాప్తంగా ఉన్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని అన్నారు.మొట్ట మొదటి సారిగా మండల కేంద్రంలో జరుగుతున్న ఈ జయంతి కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గిరిజనులు,ప్రజాప్రతినిధులు,గిరిజన ఉద్యోగులు,యువతి, యువకులు ఇతర ప్రజాప్రతినిధులు, బంజారా కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షులు అంబటి రాములు, ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నాగు నాయక్, జిల్లా అధ్యక్షులు వెంకన్న నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు సోమ్లా నాయక్, జిల్లా నాయకులు ధారాసింగ్, వెంకన్న, కిషన్ నాయక్, నూతనకల్ అధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్, తిరుమలగిరి అధ్యక్షుడు కిట్టు నాయక్,తో పాటు సీనియర్ నాయకులు హేమ నాయక్, ధారాసింగ్,లింగ నాయక్ తదితర గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎన్సిఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీని పునః ప్రారంభించాలని ఎమ్మెల్సీకి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సారంగాపూర్ వద్ద గల ఎన్సిఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీని పున ప్రారంభించాలని కోరుతూ ఎన్సిఎస్ఎఫ్ చెరుకు ఉత్పత్తి దారుల సంఘం, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు.ఈమేరకు మంగళవారం చెరుకు ఉత్పత్తి దారుల సంఘం ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలసి ఫ్యాక్టరీని పునః ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా ఉత్పత్తి దారుల సంఘం ఏఐకెఎంఎస్ నాయకులు మాట్లాడుతూ.గత ప్రభుత్వాలు, పాలకుల నిర్లక్ష్యం వల్ల ఫ్యాక్టరీ మూతపడిందని ఆరోపించారు. రైతులు చెరుకు సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారని కానీ గత ప్రభుత్వాలు ఏవి పట్టించుకోకపోవడం వల్ల ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి నోచుకోలేదని తెలిపారు. ఫ్యాక్టరీ ఆస్తులు కాపాడేందుకు ఫ్యాక్టరీ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఫ్యాక్టరీ పునః ప్రారంభం కోసం పోరాడడం జరుగుతుందన్నారు. బోధన్ ఎన్ఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ వలె సారంగాపూర్ ఎన్సిఎస్ఎఫ్ ఫ్యాక్టరీని కూడా సబ్ కమిటీలో చేర్చి, ఫ్యాక్టరీని తెరిపించి నడిపించాలని కోరామన్నారు. స్పందించిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తాను ఒక రైతు కుటుంబం నుంచి వచ్చానని రైతుల కష్టాలు ఏంటో తనకు తెలుసునని ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సిఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ పరిరక్షణ కమిటీ నాయకులు, చెరుకు ఉత్పత్తిదారుల సంఘం నాయకులు, ఏఐకేఎంఎస్ నాయకులు ఉన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా సేవా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు త్రోబాల్, బాంబ్ ఇన్ బ్లాస్ట్, మ్యూజికల్ బాల్, ఉపన్యాస పోటీలు నిర్వహించగా, పోటీలలో ఏరియాలోని సుమారు 200 మంది మహిళలు, సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్ మాట్లాడుతూ, ఈపోటీలో గెలుపొందిన మహిళలకు అంతర్జాతీయ మార్చి 8న మహిళా దినోత్సవం వేడుకలో బహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కమ్యూనికేషన్ సెల్,సేవా సమితి కోఆర్డినేటింగ్ అధికారి, డివైపిఎం ఎండి అసిఫ్, గనుల,

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 06-03-2024

జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా రంగోల్ల మురళి గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా రంగోల మురళి గౌడ్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాదులో ని ఉస్మానియా యూనివర్సిటీ లో జై గౌడ్ ఉద్యమ జాతీయ కమిటీ ప్లీనరీ సమావేశంలో జై గౌడ ఉద్యమ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూడి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. అదేవిధంగా జై గౌడ్ ఉద్యమ కమిటీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రశాంత్ గౌడ్, ఉత్నూర్ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా అంకన్నగారి శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శిగా రామాగౌడ్, జై గౌడ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధిగా అంకన్న గారి నాగరాజుగౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రంగోల మురళి గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను అధ్యక్షులుగా నియమించినందుకు జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూడి రామారావు గౌడ్ మరియు మాజీ అధ్యక్షుడు బొబోతుల లింగాగౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సమస్యల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

సీఎం , ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివ నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీ మేరకు విడుదల చేసిన మేఘ డీఎస్సీ సందర్భంగా మంగళవారం ఎల్లారెడ్డి పట్టణం అంబేద్కర్ చౌరస్తా లో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో మండల యూత్ అధ్యక్షులు అజర్ కద్రి, సురేందర్ గౌడ్, గోవింద్, సల్మాన్, అన్వేష్ ,ప్రవీణ్ ,శ్రీరామ్ , సుజిత్ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కాంగ్రెసులో చేరిన బంజారా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మండలం పులికుర్చా తండా గ్రామ బంజారా యువ నాయకుడు కోల సంతోష్ ఆధ్వర్యంలో గ్రామ టిఆర్ఎస్. అధ్యక్షుడు రామావత్ నారాయణ. ఉపాధ్యక్షుడు. కాట్రోత్ బాల్ సింగ్. గ్రామ ఉపసర్పంచ్ కోల ప్రకాష్. సుమారుగా 150 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు. ఏనుగు రవీందర్ రెడ్డి సమీక్షంలో కాంగ్రెస్లో చేరారు. వీరికి ఎనుగు రవీందర్ రెడ్డి కండుకాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తాండ యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

తిమ్మాపూర్ బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల కరపత్రాలను మంగళవారం మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుండి 19వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు, మాత స్వాములు, ఆలయ కమిటీ ప్రతినిధులు, హిందూ బంధువులందరూ సకాలంలో అధిక సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సొసైటీ అధ్యక్షులు, టిటిడి మెంబర్, ఏ రువాల కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

మున్నూరు కాపు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాల అధ్యక్షుడు కొండ దేవన్న

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్నూరు కాపు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాల అధ్యక్షుడు కొండ దేవన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధన కోసం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండ దేవన్న మాట్లాడుతూ.. మున్నూరు కాపులకు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కోసం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిందని, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు మంత్రులకు వినతి పత్రాలు అందజేశామని, మాట ఇచ్చినట్లుగానే ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ విషయంలో ఇదివరకే రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకొని జిల్లా అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లతో సమావేశం నిర్వహించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షలకు పైగా తమ సామాజిక వర్గంలో ఉన్నామని ఈ ప్రాతిపదికన కార్పొరేషన్ సాధన కోసం సహకరించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత బీ అర్ ఎస్, బీజేపి పట్టించుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం నాయకులు మంత్రి శ్రీధర్ బాబు మాత్రం స్టేట్ ఫైనాన్స్ ఏర్పాటుకు సహకరిస్తామని మాట్లాడడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ 64 మంది ఎమ్మెల్యే లకు వినతి పత్రాలు అందజేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో రెండు ఎకరాల భూమి, ఐదు కోట్ల నిధులు ఇవ్వాలని కోరారు. జనాభా ప్రదిప్రాదికన నిధులు ఇవ్వాలని అన్నారు. దేశానికి అన్నం పెట్టే కులవృత్తిని ఎంచుకున్న మాకు రాష్ట్ర ప్రభుత్వ అండగా నిలవాలన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా కులవృత్తిని కొనసాగిస్తున్న మున్నూరు కాపులకు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండ సురేఖ, సీతక్క లను ఇదివరకే సంప్రదించామని, తెలంగాణ ప్రభుత్వం మునురుకాపులను ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎం డి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, నిజామాబాద్ నగర మాజీ మేయర్ ఆకుల సుజాత, రాష్ట్ర యువత అధ్యక్షుడు బండి సంజీవ్, గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షుడు దేషెట్టి శివ, స్టేట్ సెక్రెటరీ గాండ్ల లింగం, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిన్నారెడ్డి, సెక్రెటరీ మధు సుధన్, రాష్ట్ర సలహాదారులు ఆకుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులకు మొదటి తారీకునే వేతనాలు అందజేస్తున్నందుకు బిసి ఉద్యోగస్తుల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వానికి జిల్లా బీసీ అధ్యక్షుడు కరిపే రవీందర్ ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ఉద్యోగస్తులకు పిఆర్సిలో మంచి ఫిట్మెంట్ అందించాలని, ప్రభుత్వ అన్ని శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు రెగ్యులరైజ్ చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని, 317 జీవోను పునర్ సమీక్షించాలని, బిసి ఉద్యోగుల తరఫున బీసీ ఉద్యోగ సంఘం సలహాదారులు ఆకుల ప్రసాద్, అధ్యక్షుడు కరిపే రవీందర్, సంఘం నాయకులు కలిసి మహేష్ కుమార్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పందించి మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, 317 జీవో పరిశీలన త్రి సభ్య కమిటీకి, పిఆర్సి కమిటీకి నివేదిస్తానని తెలిపారు. బిసి డైరీని రూపొందించడం అభినందనీయమని, ఏమైనా సమస్యలు ఉన్నట్టయితే నా దృష్టికి తీసుకొచ్చినట్లయితే బీసీ ఉద్యోగస్తులకు, అందరికీ నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మత చంద్రమోహన్, కోశాధికారి విట్టల్ ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దోళ్ల నాగరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అతిక్ హైమద్, రాష్ట్ర బీసీ యువజన సంఘం కార్యదర్శి బసవరాజ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాడవేడి వినోద్ కుమార్, గోపాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు సుధాకర్, శ్రీనివాస్, ప్రసాద్, నరసయ్య, అనిల్ కుమార్, దత్రిక భాస్కర్, వివిధ శాఖల ఉద్యోగ ప్రతినిధులు పాల్గొన్నారు.

మార్చ్ 8న బాన్సువాడ డివిజన్ మహాత్ముల జయంతి ఉత్సవ కమిటీ ఎంపిక..

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ మహాత్ముల జయంతి ఉత్సవ సమితి నూతన కార్యవర్గాన్ని మార్చి 8న ఆదివారం ఉదయం 10 గంటలకు బాన్సువాడ ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో ఎంపిక చేయనున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత అయ్యల సంతోష్ మంగళవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సమావేశానికి షెడ్యూల్ కులాల వాళ్లందరూ ఏ ఇతర రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా దళిత నాయకులందరూ బాధ్యతగా హాజరుకావాలని ఆయన కోరారు. మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్, లాంటి మహాత్ముల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఈ కమిటీ సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని దళిత మేధావులు అందరూ సకాలంలో హాజరై ఏకాగ్రహంగా కమిటీని ఎంపిక చేసుకొని మహాత్ముల జయంతులను ఘనంగానిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు

గోవిందు చందు సెట్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామానికి చెందిన గోవింద్ చందు సేట్ కుటుంబాన్ని మంగళవారం బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి పరామర్శించారు. ఓదార్చి, ధైర్యం చెప్పారు. తమ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్ తోపాటు ఆయన కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు

ఫర్టిలైజర్, పురుగుమందుల షాపులను తనిఖీ చేసిన ఏడి

టైమ్ ఆఫ్ వార్త - బిక్కనూర్

భిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఎరువుల, పురుగుమందుల షాపులను ఏడి భాగ్యలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. స్టాక్ రికార్డులను పరిశించారు. రైతులకు ఎమ్మార్పీ ధరలకే అమ్మలని సూచించారు. స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు బోర్డుపై సూచించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి రాధా ఉన్నారు..

వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు సంగమేశ్వర్ కాలనీకి చెందిన బారాస మైనార్టీ నాయకులు మౌలా కుమార్తె వివాహ విందు వేడుకల్లో బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ హాజరయ్యారు. ఆయన వెంట బారాస ఆరో వాడ అధ్యక్షుడు వడ్ల శివ, నాయకులు సమీర్, కాలనీవాసులు, తదితరులు, ఉన్నారు..

ఇంటర్మీడియట్ పరీక్షల్లో కేంద్రాల్లో మాస్ కాపింగ్ పద్ధతిని అరికట్టాలి

ఏఐపిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

నిజామబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో పెరిగిపోతున్న మాస్ కాపీ పద్ధతిని సంబంధిత అధికారులు అరికట్టాలని అఖిలభారత ప్రగతిశీల విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. కొన్ని కేంద్రాల్లో నామమాత్రంగా స్క్రీనింగ్ నిర్వహించి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం మూలంగానే వారు తీసుకెళ్లిన చిట్టీలతో వారు మాస్ కాపింగ్ జరుగుతుందన్నారు. విద్యాశాఖ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో ఆదేశాలిచ్చినప్పటికీ వాటిని కొందరు బేఖాతాలు చేస్తూ తూతూ మంత్రంగా పిల్లలను తనిఖీలు చేయడంతో వారి వద్ద ఉన్న చిట్టీలతో వారు మాస్ కాపీయింగ్ కు పాల్పడుతూ పట్టుపడుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా నిన్న కోట గల్లి గర్ల్స్ కాలేజీ పరీక్ష కేంద్రం వద్ద మైక్రో జిరాక్స్ తో కూడిన చిట్టీలను చూయిస్తూ తెలపడం జరిగిందన్నారు. కొంతమంది వ్యక్తులు కార్పొరేట్ ప్రైవేటు కాలేజీలకు కొమ్ముకాస్తూ నామమాత్రంగా తనిఖీలు నిర్వహించడం మూలంగానే పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరుగుతుందన్నారు. మాస్ కాపీయింగ్కు అవకాశం ఇవ్వడం వల్లనే కేసులు బుక్ అవుతూ వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి నెలకొన్న అన్నారు. దీంతో విద్యార్థులు మనస్థాపానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి జరుగుతున్న మాస్ కాపీయింగ్ అరికట్టాలని, దానికి ప్రోత్సహిస్తున్న నామాత్రంగా పనిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనీ పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 06-03-2024

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

విద్యాలయం అంటే కేవలం విద్యను బోధించడమే కాదని, విద్యార్థులకు అన్ని రంగాల పై కనీస అవగాహన కల్పించి నిష్టాతులుగా తీర్చిదిద్దేందుకు తమ విద్యా సంస్థ కృషి చేస్తుందని దిల్ సుఖ్ నగర్ శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సతీష్ అన్నారు.నేటి రోజుల్లో ధనార్జనే ధ్యేయంగా కొన్ని విద్యాసంస్థలు మొక్కుబడిగా విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ చేతులు దులుపుకుంటున్న ప్రస్తుత తరుణంలో తమ పాఠశాలలో చేరి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే మెరుగైన విద్యనందిస్తూ వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు శ్రీ చైతన్య విద్యా సంస్థ ఎల్లవేళలా కృషి చేస్తుంది.విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్ర విజ్ఞానంపై అవగాహన కోసం ఎన్నో ప్రయోగాత్మక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది .విద్యార్థి దశ నుండే జన్మనిచ్చిన తల్లిదండ్రులపై గౌరవ మర్యాదలు పెంపొందించేలా శ్రీ చైతన్య విద్యాసంస్థలు తల్లిదండ్రులకు పాదపూజ వంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతూ తల్లిదండ్రులకు బిడ్డలకు మధ్య ప్రేమానురాగాలను మరింత చేరువ చేస్తుంది.విద్యార్థులకు విద్య విజ్ఞానంతో పాటు శరీరానికి వ్యాయామం ముఖ్యమని గుర్తించిన శ్రీ చైతన్య యాజమాన్యం ఆ దిశగా విద్యార్థులకు క్రీడల్లో భాగస్వామ్యం కల్పిస్తూ క్రీడల పై వారిలో ఆసక్తిని పెంపొందింప చేస్తుంది. నేటి రోజుల్లో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై సరైన అవగాహన లేకపోవడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై కనీస అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసులతో శ్రీ చైతన్యలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు కనీస అవగాహన కల్పిస్తున్నారు. విద్యాసంస్థ పై నమ్మకంతో పిల్లల భవిష్యత్తును తమ విద్యా సంస్థకు అప్పగించిన విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటలు వేస్తుంది శ్రీ చైతన్య విద్యా సంస్థ.ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల దిల్సుక్నగర్ జోన్ ఏజీఎం సతీష్ మాట్లాడుతూ దిల్సుక్నగర్ జోన్ పరిధిలో 22 శ్రీ చైతన్య పాఠశాలలు నెలకొల్పడం జరిగిందన్నారు.ప్రతి బ్రాంచ్ లో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ చదువుతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులు ముందు వరుసలో ఉండేలా తాము కృషి చేస్తున్నామని ఏజీఎం సతీష్ తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు శ్రీ చైతన్య పాఠశాల హయత్ నగర్ ఖల్సా బ్రాంచ్ ప్రిన్సిపాల్ జంజనం.కిరణ్మయి తమదైన శైలిలో వినూత్న రీతిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసే ఆనవాయితికి స్వస్తి పలుకుతూ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులు స్కూలు ఆవరణలో లేదా వారి ఇంటి వద్ద ఒక మొక్కను నాటి మొక్క ఆలనా పాలన చూసుకునేలా వారిని ప్రోత్సహిస్తూ వృక్ష సంపద పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు.పిల్లల పుట్టినరోజు సందర్భంగా తమ గుర్తింపుగా విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేసేలా నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు ప్రిన్సిపాల్ కిరణ్మయి, కరోనా సమయం నుండి విద్యార్థులు హోం వర్క్ కు దూరం అవడంతో వారికి నిత్యం పత్రికలను చదివేల ప్రోత్సహించడంతో పాటు విద్యార్థులు ఇంగ్లీష్ రీడింగ్ పై పట్టు సాధించేందుకు వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. దీంతో విద్యార్థులు ఇంగ్లీష్ రీడింగ్ పై దృష్టి సారించి సఫలీకృతం అవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాను శ్రీ చైతన్య బ్రాంచ్ ప్రిన్సిపాల్ గా కాకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతతో విద్యార్థులతో పాటు ఆటపాటల్లో పాల్గొంటూ వారితో మమేకమై ఏ విద్యార్థికి ఏ ఆటలపై ఆసక్తి ఉందో ప్రత్యక్షంగా గమనించి విద్యార్థుల్ని ఆ వైపుగా దూసుకుపోయేలా ప్రత్యేక చొరవ చూపుతున్నారు.ప్రతి విద్యార్థికి వారి బాధ్యతను గుర్తు చేస్తూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే శ్రీ చైతన్య పాఠశాల లక్ష్యమని ప్రిన్సిపాల్ జంజనం. కిరణ్మయి ఘంటాపదంగా చెబుతున్నారు.

బిజెపి సంకల్ప యాత్రకు బయలుదేరిన నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పటాన్చెరులో నిర్వహించిన భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. జై బిజెపి జై జై బిజెపి నరేంద్ర మోడీ గారి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వచ్చే ఎంపీ ఎన్నికల్లో 400 సీట్లకు పైగా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

బాన్సువాడ శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో ఉన్న శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన మహోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారి నీ అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల ఆర్థిక సాయంతో మధ్యాహ్నం అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, కాలనీవాసులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో సమ్మె బాట పట్టిన కార్మికులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

సౌత్ క్యాంపస్ కామారెడ్డి జిల్లా జంగంపల్లి మరియు డిచ్పల్లి క్యాంపస్లలో 276మంది కార్మికులు సమ్మెబాట పట్టారు. మంగళవారం మొదటి రోజు జంగంపల్లి సౌత్ క్యాంపస్ సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతు తెలుపుతూ సిఐటి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పనిచేస్తున్నటువంటి నాన్బి టీచింగ్ అవుట్సోర్సింగ్ సిబ్బంది సమ్మె బాట పట్టారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ప్రభుత్వం వీరిని కాంట్రాక్ట్ పద్ధతిని కాకుండా ఏజెన్సీ ద్వారా నియమించినారు మొత్తం వీరిని ప్రభుత్వం పర్మిట్ చేయాలి అలాగే కనీస వేతనాలు అమలు చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ కట్ చేయాలి క్యాంప్ ఆఫీస్ లో 150 మంది విద్యార్థులు ఉంటే కేవలం 20 మంది కార్మిక తోటే పని చేస్తున్నారు. మిగతా విభాగాలైన కంప్యూటర్ ల్యాబ్ టెక్నీషియన్ ఇంకా సుమారు 25 మంది అవసరం ఉంటారు. ఇందులో భాగంగా సౌత్ క్యాంపస్ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రవి మాట్లాడుతూ ప్రధాన డిమాండ్లు అయినటువంటి ఆర్ పి ఎస్ 20 వేతనం చెల్లించాలని మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది దాన్ని పరిష్కరించాలని ఐడెంటి కార్డులు , హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని రిజిస్టర్ కి విన్నవించారు. మూడు నెలలుగా జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి మరిచారని అందుకే సమబాట పట్టామని వారు తెలిపారు. అదేవిధంగా తక్షణమే జీతాలు పెంచి అవుట్సోర్సింగ్ సిబ్బందితో పని చేస్తున్నటువంటి అందరిని రెగ్యులరైజ్ చేయాలని ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. మొదటి రోజు దీక్షలో భాగంగా కామారెడ్డి జిల్లా సిఐటియు అధ్యక్షులు అయినటువంటి చంద్రశేఖర్ గారు వచ్చి మాకు మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ యూనివర్సిటీలపై చిన్న చూపు తగ్గదని సిబ్బందికి వేతన సవరణ చేయాలని ఉద్యోగ మరియు ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందులో ఇందులో ఔట్సోర్సింగ్ సిబ్బంది శ్రీకాంత్ స్వామి శ్రీమాన్ రాజు రాజేశ్వర్ మల్లేష్ సత్తయ్య సిద్ధిరాములు వేణుమాధవ్, హారిక రజిత తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ విజయవంతం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9, 10 తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ విజయవంతం చేయాలని కార్యదర్శి పి. మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ చే ఎస్ఎఫ్ఐ తెలంగాణ కన్వెన్షన్ విజయవంతం చేయగలరని కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ 'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అని నినాదించిన దాశరథి గడ్డ నిజామాబాద్ జిల్లాలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీలో మార్చి 9, 10 తేదీలలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ కన్వెన్షన్ కు రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల నుంచి ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు. అదేవిధంగా ఈ కన్వెన్షన్ లో రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీల పరిస్థితులు, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు, నాన్ టీచింగ్ పోస్టులకై, యూనివర్సిటీలకు బడ్జెట్లో కేటాయించ నిధుల గురించి, యూనివర్సిటీల భూములను కాపాడుకునేందుకు ఫెలోషిప్, స్కాలర్షిప్ విడుదల ఇలా అనేక అంశాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యచరణ ఈ కన్వెన్షన్ లో రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ కన్వెన్షన్ కు ముఖ్య అతిథులుగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు వేణు, జి జి కాలేజ్ కమిటీ సభ్యులు పరమేశ్వర్, లత, నికిత, జూలీ, నితిన్, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ అకాడమీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన తాహర్

సన్మానించి అభినందించిన జిల్లా నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టిపిసిసి ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ ఆమ్దాన్ హైదరాబాద్ లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ గా నియమింపబడిన సందర్భంగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. తాహెర్ బిన్ హందన్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ కార్యాలయంలో ఆయనను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్సీ అరికల నర్సారెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుని జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాయబారపు కిరణ్ జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ పట్టణంలోని మానసిక విద్యార్థులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి, విద్యార్థుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ సన్నిహితులు, మిత్రులు మాట్లాడుతూ, కిరణ్ ఇదే విధంగా జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఉన్నత పదవులు అధిరోహించి,ప్రజల ప్రేమాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సుజిత్, అన్వేష్, సాత్విక్, సామ్యూల్, జమాల్, సాగర్, లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ వెంకటేశ్వర్లు ను సోమవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి నయిమ్ మాట్లాడుతూ, పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను నూతన మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోగా సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఐద కమలాకర్, చింటూ, ఏదుల రాజశేఖర్, రాం శివ, భీమినేని భాస్కర్, ఐద సుధాకర్, ఎండి అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మిక సంఘం డైరీ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (హెచ్ 58)నూతన సంవత్సరం-2024 డైరీని మంగళవారం ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషారావు,జిల్లా ఎస్ఏఓ శ్రీనివాస్,బెల్లంపల్లి డిఈ రాజన్న, ఏడిఈ శాతం శ్రీనివాస్, చెన్నూర్ ఏడిఈ రవి కుమార్, మంచిర్యాల ఏడిఈ స్వామి, మంచిర్యాల రూరల్ ఏడిఈ రాజశేఖర్, ఎమ్మార్పీ డిఈ రాజన్న,టెక్నికల్ ఏడిఈ తిరుపతిరావు, ఏడిఈ బాలకృష్ణ, ఏఈ అన్నం రమేష్,మందమర్రి ఏఈ మల్లేష్,భీమారం ఏఈ కుమారస్వామి, కొమ్మెర ఏఈ భాస్కర్, హాజీపూర్ ఏఈ మహేందర్ రెడ్డి, జెఏఓ విజయ్ లు హాజరై , డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ కార్యదర్శి ముసక నరసయ్య, సర్కిల్ కోశాధికారి సుధాకర్, మంచిర్యాల డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, డివిజనల్ కార్యదర్శి వినోద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, కోశాధికారి కృష్ణ, సబ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉస్మాన్ రమేష్, బెల్లంపల్లి డివిజన్ అధ్యక్షుడు జాల తిరుపతి, డివిజనల్ కార్యదర్శి తిరుపతి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ మహేందర్ రెడ్డి, కోశాధికారి కే అనిల్, సబ్ డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి లక్ష్మయ్య,నాయకులు ఆఫీస్ ఖాన్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మెకు పి.డి.ఎస్.యూ మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు (ఇప్టూ అనుబంధం) సమ్మెకు పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఏర్పడినప్పటి నుంచి వివిధ సెక్షన్లలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో 272 మంది పనిచేస్తున్నారని, వారికి సరైన జీతాలు ఇవ్వటం లేదని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు దేవిక, రవీందర్, అక్షయ్, హమ్మండ్లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 06-03-2024

19వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ సస్పెండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్పొ రేటర్ మీసాల సవితను సస్పెండ్ చేస్తూ బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. పార్టీ నియమనిబంధనలో ఉల్లంఘిస్తూ పార్టీకి వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొనడంతో పార్టీ క్రమశిక్షణ రహిత్యానికి పాల్పడినందున భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని ఇకనుంచి వారం రోజుల్లోపు ఆమె ప్రవర్తన పై లిఖితపూర్వకంగా జిల్లా పార్టీకి వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు.

గోడకు కన్నం వేసి మొబైల్ షాప్‌లో చోరీ

రూ. 4లక్షల నగదు, 20 స్మార్ట్ ఫోన్లు అపహరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ నగరంలో దొంగలు ఏకంగా గోడకు కన్నం వేసి మొబైల్ షాప్ దొంగతనానికి పాల్పడ్డ ఘటన నిజామాబాద్ నగరంలో వెలుగు చూసింది. రోజురోజుకు దొంగలు ఈ విధంగా రెచ్చిపోతూ దొంగతనాన్ని పాల్పడుతున్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ క్యాంప్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఈ దొంగతనం జరగడం చర్చనీయాంశంగా మారింది. నిజామాబాద్ నగరంలోని తిలక్ గార్డెన్ మున్సిపల్ కాంప్లెక్స్ లో శ్రీ వెంకటేశ్వర మొబైల్ షాప్ లో సోమవారం రాత్రి షాపు వెనుక భాగంలో కన్నం వేసి చోరీకి పాల్పడ్డారు. ఈ దొంగతనంతో షాపులోని కౌంటర్లో ఉన్న సుమారు నాలుగు లక్షల రూపాయల నగదుతో పాటు 20 స్మార్ట్ ఫోన్లు దొంగిలించబడ్డాయని మొబైల్ షాప్ యజమాని తెలిపారు. అయితే జనవరి 25న వెంకటేశ్వర మొబైల్ షాప్ షట్టర్ తాళాలు పగలగొట్టి చోరీకి ప్రయత్నించారని సిసి ఫుటేజీల ద్వారా యజమాని తెలిపారు. అయితే సోమవారం అగంతకులు తిలక్ గార్డెన్ వైపు గల మొబైల్ షాప్ గోడ వెనుక భాగానికి రంధ్రం చేసి అందులో నుంచి చిన్నపిల్లలను లోపలికి పంపించి చోరీ చేసినట్లు అనుమానిస్తున్నారు. ఇదిలా ఉండగా నిజామాబాద్ నగరంలో పోలీస్ కమిషనర్ స్వయంగా తానే రాత్రివేళ పెట్రోలింగ్ బాధ్యతలను పర్యవేక్షిస్తుండగా ఆయన క్యాంపు కార్యాలయానికి సమీపంలో ఈ విధంగా చోరీ జరగడం కోసం మెరుపు. దీంతో మంగళవారం ఉదయం ఈ విషయం వెలుగు చూడడంతో పోలీసు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. స్థానికంగా ఉన్న సీసీ టీవీ ఫుటేజీ లను పరిశీలిస్తున్నారు.

వైన్స్ షాప్ లో దొంగతనం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:-

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం పట్టణంలోని రాజీవ్ చౌక్ ఏరియా ఎస్ఆర్కే పాఠశాల సమీపంలో గల పెద్దమ్మ తల్లి వైన్ షాపులో దొంగతనం జరిగిన సంఘటన మంగళవారం పట్టణంలో కలకలం సృష్టించింది. పట్టణ ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం 10 గంటలకు యధా ప్రకారం వైన్ షాప్ ను ఓపెన్ చేసి లోపలికి వెళ్లి చూసేసరికి పైకప్పు రేకులు పక్కకు జరిపి ఉండడంతో నిర్వాహకులు వెంటనే పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.చోరీ జరిగిన వైన్ షాపును మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, పట్టణ ఏఎస్ఐ శ్రీనివాస్,క్లూస్ టీం లు సందర్శించి, క్లూస్ నమూనాలు సేకరించారు.అదేవిధంగా షాపులోని సిసి టీవీ పరిశీలించగా, దొంగ పిపి కిట్ ధరించి, మంకీ క్యాప్ పెట్టుకొని, లోపలికి ప్రవేశించాడని పోలీసులు నిర్ధారించారు.ఈ దొంగతనంలో 40వేల రూపాయల నగదు, 3బ్లాక్ అండ్ వైట్ ఫుల్ బాటిల్లు,5 కింగ్ ఫిషర్ బీర్ టిన్నులు,3 ఓసి ఆఫ్ బాటిల తోపాటు రెడ్ మీ సెల్ ఫోన్ దొంగతనం గురైయ్యాయని,వాటి విలువ సుమారు 62,800 ఉంటుందని ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మెదక్ పతేనగర్ కాలనిలో కోతుల బెడదా. .

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో నీ పతేనగర్ కాలనీ 20 వ వార్డులో కోతుల బెడదా ఎక్కువైంది . ఎన్నోసార్లు అధికారులకు పిర్యాదు చేసిన పాటించుకోవడం లేదని కాలనీ వాసులు తెలిపారు. కొన్ని సందర్భాలలో మున్సిపల్ సమావేశంలో పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

ఏడుపాయల జాతర నిధుల కోసం ఎదురుచూపులు

టైమ్స్ ఆఫ్ వార్త - పాపన్నపేట/ మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలోని పాపన్నపేట మండలంలో మరో మూడు రోజుల్లో జాతర జరగనుండగా ఇప్పటికే అధికారులకు రూపాయలు రెండు కోట్లతో ప్రతిపాదనలు పంపారు ఏడు పాయల జాతర సమీపిస్తున్న ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదు ఈనెల 8 నుంచి ప్రారంభం కానున్న జాతర కోసం అధికారులు రూపాయలు రెండు కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. గతంలో జాతర నిర్వహణ ఖర్చు దేవ స్థానం భరించేది సుమారు రూపాయలు 40 లక్షలతో ఏర్పాట్లు చేసేవారు అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఏటా ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ పండు కింద నిధులు విడుదల చేస్తూ వస్తుంది అయితే ప్రతి ఏటా జాతరకు ముందు 15 రోజుల ముందు నిధులు విడుదల అయ్యేవి ప్రస్తుతం జాతర సమీపిస్తున్న విడుదల కావడంతో అధికారులు అయోమయంలో పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఏడుపా యల వనదుర్గ ఆలయం వద్ద మహాశివరాత్రిని పురస్కరిం చుకొని మూడు రోజులపాటు జాతరను వైభవంగా నిర్వహిస్తా రు. సుమారు 10 లక్షల మంది వరకు భక్తులు హాజరవుతారు ఏటా ప్రభుత్వం జాతర కోసం స్పెషల్ డెవలప్మెంట్ పండ్లు కింద నిధులు విడుదల చేస్తూ వస్తుంది 2014-15లో రూపాయలు 80 లక్షలు 2015-16 రూపాయలు 1.50 కోట్లు 2016 -17 లో 50 లక్షలు 2017-18 రూపాయలు 1.50 కోట్లు 2019- 20 లో 75 లక్షలు 2020 -21 లో రూపాయలు కోటి 2021- 22 లో రూపాయలు ఒక కోటి 2022-23 లో రెండు కోట్ల నిధులు విడుదల చేశారు. మరో మూడు రోజుల్లో జాతర ప్రారంభం కానుంది అయినా ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదు తొమ్మిదేళ్లు ఎస్డిఎఫ్ నిధులతో జాతర ఏర్పాట్లు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి ఆలయం ఎదుట మంజీరా పాయల్లో శివుడి విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు ఆలయం చుట్టూ పూల అలంకరణ రంగు రంగుల విద్యుత్ దీపాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎల్ఈడి స్క్రీన్ లో పెద్ద పెద్ద హోల్డింగులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు ఇవన్నీ లక్షలతో కూడుకున్న పనులు ఈసారి ఇంకా నిధులు విడుదల కాకపోవడంతో అధికారులు పాలకవర్గం కొంత ఆందోళనలకు లోన్ అవుతున్నారు. జాతర ఏర్పాట్లపై ఏటీఎం మూడు నాలుగు సార్లు సన్నాహాసమే నిర్వహిస్తారు అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు కలెక్టర్ అన్ని శాఖల అధికారులు సమీక్ష నిర్వహిస్తారు కానీ ఈసారి సమావేశాలు మొక్కుబడిగా ఆగమేఘాల మీద నిర్వహించారని ఆరోపణలు ఉన్నాయి ఫిబ్రవరి 15వ తేదీన మొదటి సమావేశం మెదక్లో నిర్వహించారు 17న మరో సమావేశం నిర్వహించారు సరైన సమాచారం లేకపోవడంతో ఏడుపాయల ఈవో మోహన్ రెడ్డి చైర్మన్ బాలా గౌడ్ సకాలంలో హాజరు కాలేకపోయారు. అదేవిధంగా ఈ నెల రెండవ తేదీన ఏడుపాయల్లో నిర్వహించిన సమావేశంపై చైర్మన్ ఈఓకు ముందస్తు సమాచారం లేదని తెలుస్తుంది. మీడియా ప్రతినిధులకు అసలు సమాచారం లేకుండా పోయింది. సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు . సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపండి. ఈనెల 8వ తేదీ నుంచి ప్రారంభమై ఏడుపాయల జాతర కోసం ఎస్డిఎఫ్ కింద రెండు కోట్లు మంజూరు చేయవలసిందిగా ప్రతి పాదనలు పంపాము మంజూరు అవుతాయని భావిస్తున్నామని తెలిపారు.

తాగుడు కోసం బైకు దొంగతనాలు

ఇద్దరు బైక్ దొంగలు రిమాండ్.. నాలుగు బైకులు స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

మద్యం తాగడం కోసం.. బైక్ చోరీలకు పాల్పడుతూ ఇద్దరినీ పోలీసులు అరెస్టు చేసి మంగళ వారం రిమాండ్ కు పంపారు. వివరాల్లోకి వెళితే... భిక్కనూరు మండలం రామేశ్వరం పల్లి గ్రామానికి చెందిన కనకరాజు, సిద్దిపేట జిల్లా మిరుదొడ్డికి చెందిన లక్ష్మణులు తాగుడుకు బానిసలై బైకులను ఎత్తుకెళ్తున్నారు. గత నెల 28న భిక్కనూరులోని సిద్ధ రామేశ్వర వైన్స్, రేణుక దేవి ఎల్లమ్మ ఆలయం వద్ద నుండి రెండు వాహనాలను, సిద్దిపేట ప్రాంతంలో మరో రెండు బైకులను ఎత్తుకెళ్లారని, వారి నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలను రికవరీ చేసి, అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. వాహనాలను పార్క్ చేసే సమయంలో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని భిక్కనూర్ ఎస్సై సాయికుమార్ సూచించారు.

విజయ సంకల్ప సభలో పార్లమెంట్ ఇన్చార్జిగా బసవ లక్ష్మీ నరసయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయ సంకల్ప సభలో భాగంగా భారతీయ జనతా పార్టీ నాయకుడు బస్వాపురం లక్ష్మీనరసయ్య మెదక్ పార్లమెంట్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. సంగారెడ్డిలో జరిగిన విజయ సంకల్ప సభకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఇది వరకు నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించిన బసవపురం లక్ష్మీ నరసయ్య సభ ప్రముఖ్ గా, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా నుంచి మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిటీ సబర్బన్ మోకిల నుండి శంకర్‌పల్లి వరకు పొడిగించాలి

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మున్సిపల్ చైర్మన్ గండేటి రాజేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి నుండి మెహిదీపట్నం వరకు వెళ్లే ఆర్టీసీ సిటీ సబర్బన్ సేవలో మోకిల నుండి శంకర్‌పల్లి వరకు విస్తరించాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ గండేటి రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. శంకర్‌పల్లిలో రాజేష్ గౌడ్ మాట్లాడుతూ శంకర్‌పల్లి మున్సిపల్ మరియు మండల కేంద్రం నుంచి చాలా మంది ఇంజనీరింగ్, డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులు కూడా శంకర్‌పల్లి నుంచి హైదరాబాద్ వరకు జర్నీ చేసే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఆర్టీసీ బస్సులు మోకిల వరకే సిటీ సబర్బన్ ఉండడంతో మరి బస్సు పాసులు తీసుకుని అవకాశం లేకుండా పోయింది. శంకర్‌పల్లి నుంచి మోకిల వరకు కేవలం ఆరు కిలోమీటర్ల కి మెట్రో బస్సుకి రూ. 30 చెల్లించాల్సిన పరిస్థితి. కాబట్టి మోకిల నుంచి శంకర్‌పల్లి వరకు సిటీ సబర్బన్ లిమిట్ ను పెంచగలిగితే చాలా మంది విద్యార్థులకు, చిరు వ్యాపారులకు ఆర్థికంగా అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది, కానీ పురుషులకు కనీసం సబర్బన్ సిటీ సబర్బన్ లిమిట్ పెంచగలిగితే చాలా మందికి లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. కాబట్టి ఈ విషయంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఆలోచనలు చేసి ప్రజలకు అనుకూలంగా ఉండేటట్టు మోకిల వరకే ఉన్నటువంటి సౌకర్యాన్ని శంకర్‌పల్లి వరకు పొడిగించాలని కోరారు.

రామయంపేట మండలంలో ఎమ్మెల్యే రోహిత్ రావుకు ఘనంగా స్వాగతం

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట/మెదక్

మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పర్యటించారు ఎమ్మెల్యే రోహిత్ రావుకు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు పలికారు మొట్టమొదటిసారిగా రామయంపేట మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి విచ్చేసిన మైనంపల్లి రోహిత్ కు మెదక్ చౌరస్తా నుండి మహంకాళి దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ నిర్వహించిన అనంతరం మైనపల్లి రోహిత్ రావు మండల కేంద్రంలో పర్యటించి స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు మండలానికి సంబంధించి 84 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు నిరుపేదాల ఆడపిల్లల పిల్లల కోసం ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రామయంపేట్ కాంగ్రెస్ నాయకులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కలెక్టర్ కు ఘనంగా వీడ్కోలు సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇటీవల బదిలీ అయినా విషయం తెలిసిందే ఇన్ని రోజులు కలెక్టర్ గా బాధ్యతలో ఉండి ఎన్నో కార్యక్రమాలుచేపట్టి ప్రజల మనసులో మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ వెంకటేశ్వర్లు, టిఎన్ జీవో జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్, ప్రధాన కార్యదర్శి రాజకుమార్, జిల్లా అధికారులు వివిధ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్ మండలం పిఏసిఎస్ చైర్మన్ శంకర్ గౌడ్ మృత్తి

టైమ్స్ ఆఫ్ వార్త - నర్సాపూర్ మెదక్

మెదక్ జిల్లా నర్సింగ్ మండలం కేంద్రంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ రోజు సీనియర్ నాయకుడు పి ఎసి ఎస్ చైర్మన్ శంకర్ గౌడ్ మృత్తి చెందడం తో వారి నివాసనికి వెళ్లి పార్థివా దేహం పై పూలమాల వేసి నీవలలు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. పార్టీ ఒక్క ఉద్యమనాయకుని కోల్పోయిందని అన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 06-03-2024

అక్కన్నపేట రైల్వేస్టేషన్లో ఆగని రైళ్ళు..

టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట మెదక్

మెదక్ జిల్లాలోని అతి పెద్ద రైల్వే స్టేషన్ అయిన అక్కన్నపేటలో అజంతా రాయలసీమ ఎక్స్ప్రెస్ ఆల్టింగ్ గురించి కొన్ని ఏళ్లుగా ప్రయాణికులు కోరుతున్న అధికారులు పట్టించుకో వడం లేదు. కామారెడ్డి- మేడ్చల్ మధ్య అతిపెద్ద స్టేషన్ ఇదే కావడంతో ఎప్పుడు ప్రయా ణికులతో రద్దీగా ఉంటుంది ఆదాయం పరంగా చూసుకున్నప్పటికీ మిగతా రైల్వేస్టేషన్లో కంటే మెరుగైన ఆదాయం వస్తుంది అయినా కూడా ప్రజలు ప్రయాణికులు తిరుపతి షిరిడి తో ఇతర పుణ్యక్షేత్రాలైన బాసర నాందేడ్ లోని గురుద్వార్ ఆలయానికి సరైన సదుపాయాలు లేవు కాబట్టి అధికారులు స్పందించి ఇకనైనా అజంతా రాయలసీమ ఎక్స్ప్రెస్ ప్రయాణికుల కోరిక మేరకు ఆపవలసిందిగా కోరుచున్నారు

ఆగని అన్నదాతల ఆత్మహత్యలు

టైమ్స్ ఆఫ్ వార్త - శంకరంపేట్ మెదక్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం గవ్వల పల్లి చౌరస్తాలో చెన్నాయిపల్లి చెందిన సాయన్న నరసింహులు వయసు సుమారు (56)గల వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్టు మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రామాయంపేట మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే ముందే బడ్జెట్ గొడవ

టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం లో మున్సిపల్ బడ్జెట్ సమావేశం వాడి వేడి గా జరిగింది గతం లో 10 ఏండ్లు పాలించిన ఎమ్మెల్యే కనీసం బడ్జెట్ సమావేశానికి రాలేదని మున్సిపల్ అభివృద్ధి నీ పట్టించుకోకపోవడానికి కారణం మున్సిపల్ చైర్మన్ అంటూ 11వార్డ్ చిలక గంగాధర్ మండిపడరు వీరి ఇరువురి మధ్య గొడవ చోటుచేసుకుంది

అంతర్జాతీయ స్థాయిలో పట్టణానికి ఖ్యాతిని తీసుకురావాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అంతర్జాతీయ, జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పట్టణానికి ఖ్యాతిని తీసుకురావాలని పట్టణంలోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు శ్రీకృష్ణమాచార్యులు, సదా సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంగి సంతోష్ లు ఆకాంక్షించారు. పట్టణానికి చెందిన మార్షల్ ఆర్ట్ సాహస వీరుడు తోట రమేష్ రాజా కు హైదరాబాద్ చెందిన ప్రముఖ సంస్థచే ఆస్కార్ అవార్డు లభించగా మంగళవారం దేవాలయ ప్రాంగణంలో రమేష్ రాజా కు కృష్ణమాచార్యులు, సంతోష్ లు అస్కార్ మెడల్, దృవ పత్రాన్ని అందజేసి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తూ, మరింత మంది యువతీ, యువకులకు ఆత్మరక్షణ విద్యలో నిపుణులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

కరాటే పోటీల్లో సత్తా చాటిన అశ్విత్, జశ్విత్ లు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇటీవల పట్టణంలో నిర్వహించిన సౌత్ ఇండియా స్థాయి కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన దాసరి అశ్విత్, దాసరి జశ్విత్ లు సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించారు. పట్టణంలోని లతా గురుకుల, సైనిక్ పాఠశాల కోచింగ్ సెంటర్ లో విద్యభాసం చేస్తున్న అశ్విత్, జశ్విత్ లను మంగళవారం కోచింగ్ సెంటర్ నిర్వాహకురాలు, ప్రిన్సిపాల్ లతా వారి ఇరువురిని అభినం దించారు. ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం విద్యార్థులు ముందు ఉండాలని పిలుపునిచ్చారు కరాటేలో రాణించాలని సూచించారు. పిల్లల్లోని నైపుణ్యాన్ని వెలికితీస్తూ, వారికి శిక్షణ ఇచ్చిన వారి గురువు రంగు శ్రీనివాస్ ను సైతం ఆమె అభినందించారు. కాగా దాసరి అశ్విత్, దాసరి జశ్విత్ లు ఇరువురు పట్టణ పోలీస్ స్టేషన్లు హోంగార్డుగా విధులు నిర్వహించే దాసరి శ్రావణ్ కుమార్ కుమారులు కావడం విశేషం.

ఘనంగా శ్రీ యోగానంద లక్ష్మీనృసింహుడి పారువేట



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

శ్రీ యోగానంద లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్స వాలను పురస్కరించుకొని మంగళవారం పారువేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పారువేట కార్యక్రమం లో సాంప్రదా యాల ప్రకారం స్వామి అమ్మవార్లను అలంకరించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అశ్వ వాహనంపై స్వామి వారిని పురవీధుల గుండా ఉ గ్రనరసింహుడి అవతారంలో స్వామి వారి తరపున ఈటెను విసిరి పారువేట ఉత్సవం నిర్వహించి స్వామి వారిని తిరిగి ఆలయానికి చేర్చారు. ఈ సందర్భ ంగా బేరీలు, డప్పు చప్పులతో నృత్యాలు, కళాకారుల వేషాధా రణలు చేసి అలరించారు. బ్రహ్మోత్స వాలకు సహకరించిన పలువురికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు, ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేం దర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మొరపాక సత్యం, తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన మహారాజ్,తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కొరవిడత అవిలయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు రత్నం లక్మాజీ,జేరిపోతుల సోమయ్య, ఏఈఓ శ్రీనివాసరెడ్డి,ఆలయ అర్చకులు అర్వపల్లి రాంబాబు ఆచార్యులు, పవన్ ఆచార్యులు,ఆనంద్ ఆచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

ప్రజలకు పోలీస్ శాఖ మెరుగైన సేవలు అందించాలి

బోనకల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీఐ మధు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని బోనకల్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం మధిర సీఐ మధు సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేసి,స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. మండలంలో గల 22 గ్రామాల యొక్క భౌగోళిక స్థితిగతులను అడిగి తెలుసుకుని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సై కడగండ్ల మధుబాబుకు సూచించారు. మండలంలో ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు లేకుండా ఇసుక,మట్టి అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 100 డయల్ కేసుల్లో తక్షణమే స్పందించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో యువత చెడు వ్యసనాలకు బానిసవ్వకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.మండల కేంద్రంలో ప్రధాన కూడళ్లు,గ్రామాల్లో సీసీ కెమెరాలు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

టైమ్స్ ఆఫ్ వార్త,శంకర్ పల్లి:

సీఎం రేవంత్ రెడ్డిని మంగళవారం సచివాలయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎంను కలిశానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తానని సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం కంశెట్టిపల్లి గ్రామంలో ఎల్ఐసి యూనిట్ శ్రీకాకుళం శిబిరంలో భాగంగా మంగళవారం ఎన్ఆర్ఎన్కె ప్రభుత్వ కళాశాల విద్యార్థులు గ్రామ ప్రజలకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీదేవి, స్పెషల్ ఆఫీసర్ వాణి, హెచ్ఎం భూషణ్, వెంకట్రావు, దీక్షితులు, కార్యదర్శి శశిధర్, సున్నం సాయిలు, మేకల రామన్న, విద్యార్థులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

ఖమ్మం - బోనకల్ ప్రధాన రహదారిపై ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం అర్బన్ మండలంలోని దమ్మాపురం సరిహద్దులో ఉన్న ఎస్సార్ హోమ్స్ దగ్గరలో రోడ్డు పక్కన ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి పక్కన చెత్తకు నిప్పు పెట్టడంతో చెట్లకు అంటుకొని మంటలు ఎగిసిడడంతో విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ఫైర్ ఇంజన్ వాళ్లకు తెలియజేయడంతో ఫైర్ ఇంజన్ ద్వారా మంటలు ఆరిపారు .దీనితో పెద్ద ప్రమాదం తప్పింది. రోడ్డు పక్కన ఉన్న పెద్ద పెద్ద చెట్లు కాలిపోవడంతో పాటు విద్యుత్ స్తంభానికి తగిలే ప్రమాదం ఉండడంతో విద్యుత్ అధికారులు విద్యుత్తును ఆఫ్ చేశారు. దీంతో ప్రమాదం తప్పిపోయింది. ఈ కార్యక్రమంలో జేఈ ఉ మామహేశ్వరి , లైన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, జేఎల్ఎం వీరన్న ,కిషోర్, లైన్మెన్ సాయిలు, ఫైర్ ఇంజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు

ప్రజా వాయిస్, తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతరం గ్రామ శివారు బిక్కేరు వాగు నుండి జనగామ జిల్లా కొడకండ్లకు అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ లను మంగళవారం నెల్లిబండ తండా శివారులో పట్టుకొని కేసునమోదు చేశామని. పోలీసులు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 06-03-2024

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కౌడగని రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ వి.రఘుబాబు పాల్గొని, పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకం, దూడలకు నట్టల నివారణ, లింగనిర్ధరణ వీర్యం(సెక్స్ డ్ సెమెన్) ఆడ దూడలు మాత్రమే పుట్టుతా యని వివరించారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డా.మలోత్ రాజేందర్ నాయక్, పి.వి.నర్సింహారావు, వెటర్నరీ యూనివర్సిటీ డా.రాజశ్రీ, పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు ఎదకు రాని పశువులకు చూడి పరీక్షలు చేసి 86పశువులకు చికిత్స చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 45 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వై. రాజేశ్వరరావు, గోపాలమిత్ర సుదగోని గోపాల్, ఎం.సంపత్, ఎం.రజిత, చేవ్వెల రమేశ్, పశువైద్య సిబ్బంది సాయిరాం, ఐలయ్య, శ్రీనివాస్ ఇంటాస్, ఫార్మ రెప్రజెంటేటివ్ లు, బుచ్చయ్య, గ్రామ స్తులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎంగా తెలంగాణ

అలా అన్నందుకే తనకు కుటుంబం లేదని విమర్శలు చేస్తున్నారన్నారు. దేశంలోని 140 కోట్ల మంది భారతీయులూ తన ప్రజలేనని, దేశంలోని ప్రతి చెల్లీ, ప్రతి తల్లీ తన కుటుంబ సభ్యురాలేనని చెప్పారు. ఇది ఇండియా కూటమికి అర్థం కావడం లేదన్నారు. వాళ్లు తమ కుటుంబాలకు విలాసవంతమైన ఇండ్లను కట్టిస్తే తాను ప్రధాని అయ్యాక నాలు కోట్ల ఇండ్లను పేదలకు కట్టించానని తెలిపారు. వాళ్లలాగా ప్రజలు తలదించుకునే పనులను తాను చేయబోనని నొక్కి చెప్పారు. దళితుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టామన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఉన్నతస్థాయి కమిటీ వేశామనీ, దానిపై కీలక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తెలంగాణలో బీజేపీ పట్ల ఆదరణ పెరుగుతున్నదనీ, ప్రజల ఆశీర్వాదాన్ని వృథా కానివ్వబోనని హామీనిచ్చారు. తెలుగు ప్రజలు ప్రపంచంలోని పలు దేశాల్లో కీలక భూమిక పోషిస్తున్నారనీ, ఇది చాలా గర్వకారణంగా ఉందని చెప్పారు. మోడీ ఏదైతే చెబుతాడో అదే చేస్తాడన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 370 ఆర్టికల్ రద్దు చేశామనీ, అయోధ్యలో రామమందిరాన్ని కట్టించామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. ఆ రెండు పార్టీలకు అబద్ధాలు చెప్పడం, దోచుకోవడమే తెలుసునన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం కుంభకోణానికి పాల్పడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడానికి బదులు ఆ ఫైలును మూసేసిందని విమర్శించారు. 'తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కావాలి..బీజేపీకి ఓటువేయాలి..దేశ భవిష్యత్తు కోసం 400 సీట్లలో గెలిపించాలి' అంటూ తెలుగులో ప్రసంగాన్ని ముగించారు.

రియల్టర్ల నుంచి రాహుల్‌గాంధీ ట్యాక్స్ వసూలు : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు రియల్టర్లు, వ్యాపార వేత్తల నుంచి రాహుల్‌గాంధీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణలో పదేండ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మార్పేమీ రాలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కుటుంబ, అవినీతి పార్టీలనీ, వాటికి ఏఐఎం తోడైందని ఆరోపించారు. తెలంగాణ మార్పు రావాలంటే కుటుంబ పార్టీలకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. మోడీ గ్యారంటీ ఇస్తారంటే కచ్చితంగా నెరవేరుతుందన్నారు. మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. తెలంగాణలో 17 సీట్లలోనూ బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.గ్రామాలు, రాష్ట్రాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందనే విజన్‌తో ప్రధాని మోడీ వెళ్తున్నారని చెప్పారు. ఈ సభలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎల్పీ నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి, ఉపనేత వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, బీజేపీ నేతలు రఘునందన్‌రావు, బంగారు శృతి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నదీ గర్భంలో తొలి మెట్రో టన్నెల్

కోల్‌కతాలో నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

కోల్‌కతా : భారత్‌లోనే మొట్టమొదటి సారిగా కోల్‌కతాలో నదీ గర్భంలో నిర్మించిన మెట్రో టన్నెల్‌కు ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇది పట్టణ ప్రాంత రవాణాను విశిష్ట రీతిలో మెరుగుపరచనుండగా ప్రధాని మోడీ దేశాల మీదుగా పలు కీలక మెట్రో, రాపిడ్ ట్రాన్సిట్ ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. పట్టణ ప్రాంతాల్లో రవాణాను, అనుసంధానాన్ని పెంచడంలో ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు. హౌరా మైదాన్ ఎస్‌ప్లనేడ్ మెట్రో సెక్షన్‌తో కూడిన కోలకతా మెట్రో ఎక్స్‌టెన్షన్‌లో భారత్‌లోనే తొలిసారిగా ఒక పెద్ద నది కిందుగా సాగే రవాణా టన్నెల్ చేరి ఉంది. దీనిని దేశంలో మౌలిక వసతుల అభివృద్ధిలో కీలకమైన మైలురాయిగా అభివర్ణిస్తున్నారు. ఈ సెక్షన్ నిర్మాణంలో ఇమిడి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని సూచిస్తుండడమే కాకుండా కోల్‌కతాలో బాగా జనసమ్మర్దంగా ఉండే రెండు ప్రాంతాల వ్యూహాత్మక అనుసంధానాన్నీ చాటిచెబుతున్నది. నగర రవాణా నెట్‌వర్క్ సామర్థ్యాన్ని ఇది పెంచుతోంది. నదీగర్భంలోని మెట్రోతో పాటు కవి సుభాష్ హేమంత ముఖోపాధ్యాయ్ మెట్రో సెక్షన్, జోకా ఎస్లనేడ్ లైన్‌లో భాగమైన తారతలా-మజెర్‌హాట్ మెట్రో సెక్షన్‌ను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం కోల్‌కతాకే పరిమితం కావడం లేదు. దేశవ్యాప్తంగా పలు ఇతర ముఖ్య ప్రాజెక్టులకు కూడా ప్రధాని మోడీ ప్రారంభోత్సవం చేయనున్నారు. వాటిలో పుణెలో రూబీ హాల్ క్లినిక్ నుంచి రామ్‌వాడి వరకు మెట్రో మార్గం, కొచ్చిలో ఎస్ఎన్ జంక్షన్ మెట్రో స్టేషన్ నుంచి త్రిపునితుర మెట్రో స్టేషన్ వరకు మెట్రో రైల్ మొదటి దశ విస్తరణ, ఆగ్రాలో తాజ్ ఈస్ట్ గేట్ నుంచి మంకమేశ్వర్ వరకు మెట్రో విస్తరణ, ఢిల్లీమీరట్ ఆర్ఆర్‌టిఎస్ కారిడార్‌లో దుహాయిమోడీనగర్ (ఉత్తర) సెక్షన్ కూడా ఉన్నాయి. అంతే కాదు. పుణెలో పింప్రి చించ్‌వాడ్ మెట్రో, నిగ్డి మధ్య మెట్రో రైల్ ప్రాజెక్ట్ మొదటి దశ విస్తరణకు మోడీ శంకుస్థాపన కూడా చేయనున్నారు.

భువనగిరి పట్టణ సమగ్రాభివృద్ధి ఏ ప్రథమ కర్తవ్యం

- ప్రజలు మెచ్చుకునే పట్టణంగా తీర్చిదిద్దటమే నా ధ్యేయం
- ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదం
- మున్సిపల్ స్థలాలను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

హైదరాబాద్‌కు కూత పెట్టు దూరంలో ఉన్న భువనగిరిని చోళులు, కాకతీయులు పాలించిన పట్టణమని, ఇటువంటి పుణ్యభూమిని ప్రజారంజకమైన ప్రజా పాలనతో ప్రజలు మెచ్చు కునే పట్టణంగా తీర్చిదిద్దటమే నా ప్రథమ కర్తవమని ఇటీవల జరిగిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో మెజార్టీ ఓట్లతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. భువనగిరి మున్సిపాలిటీ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన బడ్జెట్ ప్రత్యేక కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ మాయదశరత, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయబడింది.ఈ ప్రత్యేక కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, స్వతంత్ర కౌన్సిలర్ లు హాజరయ్యారు. 2024-25 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ ను ఏకగ్రీవంగా ప్రత్యేక కౌన్సిల్ సమావేశం అనంతరం ఆయన టైమ్స్ ఆఫ్ వార్త తో మాట్లాడుతూ ఇటీవల కాలంలో భువనగిరి పట్టణ ప్రధాన రహదారిని పట్టణ ప్రజల సౌకర్యార్థం 100 ఫీట్ల రోడ్డుతో రోడ్డు వెడల్పు కార్య క్రమాలను చేపట్టడం జరిగిందని చైర్మన్ పోతంశెట్టి వెంక టేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మిగిలిన పనులను పూర్తి చేసేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంతేగాక వాహనదారులకు పాదచారులకు అసౌకర్యాలు కలిగిస్తున్న వ్యాపారస్తులను హెచ్చరిక హెచ్చరించడం జరుగుతుందని, అంతేగాక మున్సిపల్ రోడ్లను ఆక్రమించుకొని అక్రమ వ్యాపా రం చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని చైర్మన్ హెచ్చరించారు. రోడ్లను వెడల్పు చేసింది అక్రమ వ్యాపారాలు నిర్వహించడం కోసం కాదని, పట్టణాన్ని సుందరీకరణ చేయడంలో భాగంగా రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపారస్తులు భవనాల యజమానులు సహకరించ డంతోనే రోడ్డు వెడల్పు కార్యక్రమాలను విజయవంతంగా చెప్పడం జరిగిందని ఆయన వివరించారు. ఇటువంటి పట్టణాన్ని స్వార్థపర వ్యాపారాల కోసం పట్టణ అభివృద్ధి పనులు చేపట్టడం జరగలేదని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ అధికారులు తీవ్రమైన చర్యలు చేపట్టగా ఉంటే మున్సిపాలిటీకి చెందిన రోడ్లలలో వెలిసిన దుకాణదారులు, రాజస్థానీయులు చేపట్టిన గప్‌చుప్ దుకాణాలు, మున్సిపల్ స్థలాల ఆక్రమణదారులు తమకు తామే స్వచ్ఛందంగా తొలగించుకోలేకపోతే తమ సిబ్బంది కఠినంగా వ్యవహరిం చాల్సి వస్తుందని చైర్మన్ హెచ్చరించారు. తాను తన తండ్రి ద్వారా ద్వారా రాజకీయ వారసత్వం పూనికిపిచ్చుకున్నానని, విద్యార్థి దశ నుండే ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్ క్రియాశీల రాజకీయాలలో ఉంటూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఎన్నో ప్రజా ఉద్యమాలను నిర్వహించిన అనుభవం తనకున్నదని, గతంలో భువనగిరి నియోజకవర్గం అభ్యర్థిగా బరిలో ఉండి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని ఆయన వివరించారు. భవాని పట్టణానికి వన్నె తెచ్చే విధంగా చేపట్టనున్న వినాయక చౌరస్తా జంక్షన్ తో పాటు జగ్జీవన్ రామ్ చౌరస్తా జంక్షన్ లను త్వరగా పూర్తిచేసి పట్టణ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ వ్యవస్థకు అంతరాయం కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టేందుకు త్వరలో జంక్షన్ల విస్తరణ పనులను చేపట్టామని ఆయన ధీమా వ్యక్తపరిచారు. అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో భువనగిరి ఒకటని, టౌన్ ప్లానింగ్ విభాగాన్ని బలోపేతం చేయడమే గాక జోనల్ బిల్డింగ్ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయడం జరుగు తుందని పోతశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. నూతనంగా భవనాలు నిర్మించుకునే వారు పార్కింగ్ స్థలాలను చూపిస్తేనే బిల్డింగ్ పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని ఆయన సూచించారు. నూతన యుగంలో ప్రతి ఒక్కరూ ఫోర్ వీలర్ డ్రైవింగ్ ప్రాధాన్యతను ఇవ్వడంతో భవనాలలో పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో మునిసిపల్ స్థలాలలో వారి వాహనాలను పార్కింగ్ చేయడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. టౌన్ ప్లానింగ్ విభాగం వారు 2019 చట్టాన్ని కచ్చితంగా అమలు చేయకపోతే భవిష్యత్తులో ప్రజలకు అన్ని కష్టాలే ఏర్పడ నున్నాయని ఆయన తెలిపారు. మంగళవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో 12 అభివృద్ధి అంశాలపై కౌన్సిల్ సమగ్రంగా చర్చ జరిగిందని చైర్మన్ తెలిపారు. అంతేగాక ఎన్నో పాలనాపరమైన అంశాలతో పాటు చేపట్టబోవే అంశాలపై కౌన్సిల్ సమగ్రంగా, లోతుగా చర్చించిందని తెలిపారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న సిబ్బంది బయోమెట్రిక్ హాజర పై కమిషనర్ దృష్టి సారించాలని కోరారు. అంతేగాక పట్టణ పరిధిలోని 35 వార్డులలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించి ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని కమిషనర్ తో కోరారు.2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలలో చేపట్టిన అంచనా క్యాపిటల్ ఆదాయం, వేయాలను, బడ్జెట్‌లో రూపొందించిన అంశాలపై సమగ్రం గా చర్చించి నూతన బడ్జెట్ ను రూపొందించామని చైర్మన్ తెలిపారు. ఆదాయ వనరుల జాబితాలను సిద్ధం చేయాలని పన్నుల ద్వారా వచ్చే ఆదాయ వనరులను సవరించి 2024-25 బడ్జెట్ ను రూపొందించినట్లు చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. అంతేగాక పన్నులు,ఆస్తి పన్నుల ద్వారా వచ్చే ఆదాయ వనరులపై ప్రత్యేక బడ్జెట్ కౌన్సిల్ సమగ్రంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదముద్రవేయటం హర్షనీయమన్నారు. భవిష్యత్తులో భవనగిరి పట్టణ అభివృద్ధి కోసం 730 కోట్ల రూపాయల అంచనా బడ్జెట్ సిద్ధం చేసిన ట్లు ఆయన వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో టౌన్ ప్లానిం గ్ సిబ్బందితోపాటు, పారిశుద్ధ్య సిబ్బంది పై కమిషనర్ ప్రత్య క్షత చూపాలని ఆయన కోరారు. ఏ పట్టణానికైనా పరిశుద్ధం, టర్నింగ్ ప్లానింగ్ సామర్థ్యం పైనే కౌన్సిల్కు మంచి పేరు వస్తుందని చైర్మన్ వివరించారు. వీరి రోజు పట్టణంలోని అభివృద్ధి చెందిన ప్రాంతాలతో పాటు, బలహీనవర్గాలు నివసించే ప్రాంతాల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని మున్సిపల్ చైర్మన్ సిబ్బందితో కోరారు. పురపాలక సంఘం సిబ్బంది చేసే కృషితోనే కౌన్సిలింగ్ మంచి పేరు వస్తుందని ఆయన గుర్తు చేశారు.

ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

మొదటి పేజీ తరువాయి)..

ఈ కేసులో గతంలో విచారణ కోర్టు ఇచ్చిన తీర్పు న్యాయసూత్రాల మేరకు లేదని, కాబట్టే దానిని పక్కనపెట్టి నిందితులందరినీ విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నామని తెలిపింది. కాగా, తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయటానికి వీలుగా తీర్పు అమలును ఆరు వారాలపాటు నిలిపివేయాలని ప్రాసిక్యూషన్ న్యాయవాది మౌఖికంగా కోర్టును కోరారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టే కోరుతూ విజ్ఞాపనను దాఖలు చేయమని ఆదేశించింది. ఈ నేపథ్యంలో, మహారాష్ట్ర ప్రభుత్వం బాంబే హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

మావోయిస్టులతో భేటీకి ఏర్పాటు చేశారని..

ఐదేళ్ల వయసులోనే పోలియో సోకడంతో సాయిబాబాకు 90 శాతానికిపైగా వైకల్యం ఏర్పడింది. చిన్ననాటి నుంచే ఆయన వీల్‌చైర్‌కు పరిమితమయ్యారు. ఢిల్లీ యూనివర్సిటీకి అనుబంధంగా ఉండే రామ్‌లాల్ ఆనంద్ కాలేజీలో సాయిబాబా ఇంగ్లిష్ ప్రొఫెసర్‌గా పని చేసేవారు. ఆయనకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని పోలీసులు పలుమార్లు ఆరోపించారు. మావోయిస్టులతో భేటీ కానున్నారనే ఆరోపణలపై హేమ్ మిశ్రా, ప్రశాంత్ రాహీలను పోలీసులు 2013లో అరెస్టు చేశారు. వారు మావోయిస్టులను కలిసేందుకు ప్రొఫెసర్ సాయిబాబా ఏర్పాటు చేశారని 2014లో మహారాష్ట్ర పోలీసులు సాయిబాబాను ఢిల్లీలోని ఆయన ఇంటిలోనే అరెస్టు చేశారు. అప్పటి నుంచి నాగ్‌పూర్ సెంట్రల్ జైలులో ఉన్నారు.

ఇంటికి తిరిగొచ్చే వరకూ ఆందోళనే!

ప్రొఫెసర్ సాయిబాబాను హైకోర్టు విడుదల చేస్తూ తీర్పు ఇవ్వటంపై ఆయన భార్య వసంత కుమారి హర్షం వ్యక్తం చేశారు. చాలా సంతోషంగా ఉందని, అయితే, 2022లో కూడా ఇలాగే తీర్పు వచ్చినప్పటికీ.. ఆ తీర్పును ప్రభుత్వం సవాల్ చేసిందని, కాబట్టి, ఈసారి సాయిబాబా ఇంటికి వచ్చే వరకూ కుటుంబమంతా ఆదుర్దాగానే ఎదురు చూస్తుంటామని తెలిపారు. తన భర్త జైలులో ఉన్న పదేళ్లు తమకు మానసికంగానేగాక ఆర్థికంగానూ సవాళ్లతో కూడుకున్న కష్ట కాలమని ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా తరఫు న్యాయవాది ఇందిరా జైసింగ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'సాయిబాబాను పదేళ్ల తర్వాత నిర్దోషిగా తేల్చారు. ఆ నష్టానికి బాధ్యులెవరు' అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్‌తో బీఎస్పీ పొత్తు

మొదటి పేజీ తరువాయి)..

సమావేశం ఉంటుందని చివరి నిమిషంలో ప్రకటించడంతో.. అక్కడి కీలక నేతలు తెలంగాణ భవన్ నుంచి వెనుదిరగాల్సి వచ్చింది. దీంతో.. ప్రవీణ్‌కుమార్ పేరు పరిశీలన కోసమే ఈ మీటింగ్ వాయిదా పడి ఉండొచ్చన్న సంకేతాలు బలపడుతున్నాయి. ఇదిలా ఉంటే.. నాగర్ కర్నూల్ సిట్టింగ్ ఎంపీ రాములు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి.. బీజేపీలో చేరారు. ఇటీవల బీజేపీ ప్రకటించిన లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాలో రాములు తనయుడు భరత్‌కు నాగర్ కర్నూల్ సీటు కేటాయించింది కమలం పార్టీ. మరోవైపు కాంగ్రెస్ నుంచి ఈ స్థానానికి గట్టి పోటీనే ఉంది. అయితే.. సీనియర్ నేత మల్లు రవిని పార్టీ బరిలో నిలిపే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

పెద్దన్న అంటే తప్పేముంది!?

మొదటి పేజీ తరువాయి)..

బాధ్యులపై క్రమంగా చర్యలుంటాయని, ఒకేసారి నిర్ణయం తీసుకోవడానికి తాను కేసీఆర్‌లా 80 వేల పుస్తకాలు చదవలేదని, మోదీలా విశ్వ గురువుని కాదని ఎద్దేవా చేశారు. రాష్ట్రాభివృద్ధి, పలు ప్రాజెక్టుల అంశాలకు సంబంధించి ప్రధాన మంత్రికి కేసీఆర్‌లా చెవిలో చెప్పలేదని, బహిరంగంగానే చెప్పానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని అనాథల నుంచి ప్రజా ప్రతినిధుల వరకూ ఎవరైనా కలవవచ్చని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. సీఎంను ఎమ్మెల్యేలు కలిస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఒక సీఎంను ప్రజా ప్రతినిధులు స్వేచ్ఛగా కలిసే పరిస్థితి పదేళ్లలో లేకుండాపోయిందని తప్పుబట్టారు. కేసీఆర్ తన విద్యార్హతల విషయంలోనూ పార్లమెంటుకు తప్పుడు పత్రాలను సమర్పించారని తెలిపారు. బీకాంలో ఫిజిక్స్ చదివిన జలీల్‌ఖాన్ గురించే అందరికీ తెలుసని, కానీ, ఎమ్మెస్సీలో పొలిటికల్ సైన్స్ చదివిన వ్యక్తిని తాను ఎక్కడా, ఎప్పుడూ చూడలేదంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే చెబుతా డని విమర్శించారు. తన ఇల్లే తనకు క్యాంప్ ఆఫీస్ అని చెప్పారు. 7, 8 తేదీల్లో కాంగ్రెస్ అభ్య ర్థుల తొలి జాబితా విడుదలయ్యే అవకాశం ఉందని, అభ్యర్థులను కేంద్ర పార్టీ నిర్ణయిస్తుందని వెల్లడించారు. తమ అన్నదమ్ముల్లో ఎవరూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, తాను కూడా ప్రోత్సహించడం లేదని స్పష్టం చేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం కేసీఆర్‌ను కలవడంపై స్పందించిన సీఎం.. రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే కొన్ని మబ్బులు తొలగిపోతున్నాయని అన్నారు.

త్వరలో చట్టపరంగా చర్యలు తప్పవు

ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వారికి రాజకీయంగా శిక్ష వేసి ఇంట్లో కూర్చోబెట్టారని, త్వరలో చట్టపరంగా కూడా చర్యలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎల్ఆర్ఎసపై అన్ని నియోజక వర్గాల్లో నిరసనలకు పిలుపునిచ్చిన కేటీఆర్ సిరిసిల్ల జంక్షన్లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దీక్ష చేయాలని, అలా చేస్తే తిన్నదన్నా అరుగుతుందని ఎద్దేవా చేశారు. ఇంత కాలం గాదె కింద పందికొక్కుల్లా తిన్నారని విమర్శించారు. వీలైతే కేటీఆర్ మంచినీళ్లు కూడా తాగకుండా దీక్ష చేస్తే ఆయనిచ్చిన నిరసన పిలుపునకు చిత్తశుద్ధి ఉన్నట్టన్నారు. "అసెంబ్లీలో ప్రతిపక్ష నేతే లేరు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆ సీట్లో పద్మారావు కూర్చున్నారు. అసెంబ్లీకి రాకుండానే మాకు పాలనపై పట్టు రాలేదని మాట్లాడితే ఎలా!? అని రేవంత్ ప్రశ్నించారు.

ఊర్లు కొట్టుకుపోతే బాధ్యత ఎవరిది!?

కాళేశ్వరం, మేడిగడ్డపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్ ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని, కుంగింది రెండు పిల్లర్లేనని అంటున్నారని, కానీ ప్రాజెక్టు మొత్తంలో మేడిగడ్డే ముఖ్యమైనదని రేవంత్ స్పష్టంచేశారు. అన్నారం బ్యారేజీకి నీళ్లను ఎత్తిపోయాలని హరీశ్ అంటున్నారని, అక్కడ కూడా లీకేజీ అవుతుంటే నీటిని నింపడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. వాళ్ల దొంగతనం కప్పిపుచ్చుకునేందుకే ఎత్తిపోయమంటున్నారని తప్పుబట్టారు. "ఇప్పుడు అన్నారంలో నీళ్లు నింపమంటున్నారు. తర్వాత ఊర్లకు ఊర్లు కొట్టుకుపోతే ఎవరిని అడగాలి. రిపేర్లను తమకు ఇస్తే చేసి చూపిస్తామని అంటున్నారు. వాళ్లు నిర్మిస్తేనే కదా ఇలా కుంగిపోయింది. ఈ విషయంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ కమిటీ ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసే వరకూ దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేం. పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాతే చర్యలు తీసుకుంటాం. ఎవరిపైనా కక్షపూరితంగా వ్యవహరించబోం. బహిరంగంగా కాల్చి చంపిన కసబ్‌ను కూడా విచారించారు. కాళేశ్వరంపైనా కేసీఆర్‌కు అవకాశం ఇవ్వాలి. ఆ తర్వాత విచారించాలి. అలా చేయకపోతే సమాజం మమ్మల్ని ప్రశ్నిస్తుంది" అని వ్యాఖ్యానించారు. లోపం నిర్మాణంలో ఉందా, నిర్వహణలోనా అన్న విషయాన్ని ఇంజనీరింగ్ నిపుణులే తేల్చాలన్నారు. చాలా మంది అధికారులు అవినీతిలో భాగస్వాములని, వారిపైనా చర్యలు ఉంటాయని చెప్పారు. సాగర్, శ్రీశైలం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ఎలాంటి ఇబ్బంది రాలేదన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. 'రాష్ట్రంలోనూ కాళేశ్వరం కట్టారు, కూలింది' అన్నట్లుగా పరిస్థితి తయారైందన్నారు. తుమ్మిడిహెట్టితో కాళేశ్వరానికి ఎలాంటి సంబధం లేదని, దాని ద్వారా ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 1.60 లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోనూ బీజేపీ ప్రభుత్వమే ఉందని, అందుకే ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలని మోదీని కోరానని తెలిపారు. కేంద్రం, మహారాష్ట్ర అంగీకరిస్తే గంటలో పనులు మొదలుపెడతామన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066